ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

TELEPHONE : 4343

సంపుటి 9 సంచిక 185 విజయవాడ, జనవరి 6, 1969 సోమవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఉ. పై.	పోస్టు ద్వారా ఉ. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2

గుంటూరు శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో గొప్ప కుస్తీ పోటీలు

1969 జనవరి 12 నుంచి 16 వరకు

ఈ పోటీలలో బెంగుళూరు క్రిష్ణప్ప (గదవిన్నర్), అఖిల భారత కుస్తీ పోటీలలో దిగ్విజయము పొందిన హింద్ కేసరి అబ్దుల్ రహీం పరవ్ తారాసింగ్ సత్తా మున్నగు 150 మంది మల్లయుద్ధ వీరులు పాల్గొందురు.

"కామన్వెల్త్ సమావేశం పట్ల నిరాశకు ఎట్టి తావు లేదు"

ప్రధానుల సభలో పాల్గొనడానికి లండన్ పయనమై వెడుతూ ప్రధాని గాంధి అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 5—

కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి లండన్ వెళ్ళారు.

ఇండియా, ఇరాన్‌ల మధ్య సత్సంబంధాలను పెంపొందించడానికై సకల చర్యలను తీసికొనడానికి ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నట్టు పాలం విమానాశ్రయంలో శ్రీమతి గాంధి విలేకరులకు చెప్పారు

టూటా ఫ్యెటలైజర్ ప్రాజెక్టు విషయంలో మోనియాను దిగుమతి చేసికొనే విషయమై ఇతర దేశాలతోపాటు ఇరాన్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్టు శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ లండన్‌లో అయిదు రోజులు వుంటారు. ఆమె బృందంలో విదేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ వి. ఆర్. భగత్. కార్యదర్శి శ్రీ పి. ఎన్. హక్సార్ సమేతంగా ఇంకా ఉన్నతాధికారులు వున్నారు.

కామన్వెల్త్ సమావేశంపై విరాళ చెందవలసిన అవసరం లేదని శ్రీమతి గాంధి అన్నారు.

లండన్ బయలుదేరే ముందు ఒక ఇంటర్వ్యూలో ప్రధాని శ్రీమతి గాంధి మాట్లాడుతూ, పరస్పరం అభిప్రాయాలను, అనుభవాలను తెల్సుకొనడానికి కామన్వెల్త్ ఒక వేదిక అని విశదం చేశారు. దాని సభ్య దేశాలలో అధిక భాగం కొత్తగా స్వాతంత్ర్యాని పొందిన, చైతన్యవికసితమైన రాజ్యాలు అని ఆమె తెలిపారు.

తూర్పు ఆసియన్, లాటిన్ అమెరికన్ దేశాల స్వాతంత్ర్య, శుద్ధతా విషయాలపై వానాటికి పెరుగుతున్న భయాందోళనల గురించి కామన్వెల్త్ ప్రధాన భాగస్వామి గా శాంతి క్షేమ సమీకరించడంలో ఇండియా స్థానం గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీమతి గాంధి ఇలా అన్నారు:

"ద్వైపాక్షిక, ప్రాంతీయ సమస్యలు ఏ ప్రాంతంలో నైనా వుంటాయి. వాటిని వీలైనంతవరకు తగ్గించుకొనడానికి మనము ప్రయత్నించాలి. రాయబారాలద్వారా వాటిని పరిష్కరించుకోవాలి.

"యుద్ధంవల్ల పరిష్కారాలు సిద్ధించవు. కాని, పరిస్థితి మరింత విషమిస్తుంది. కొత్త సమస్యలు పుడతాయి. రాజకీయస్థిరత, ఆర్థిక పౌష్టవం వున్నపుడే ఏ దేశమైనా బలంగా వుండగలదు.

"కేవలం యుద్ధరాహిత్యం శాంతి కాజాలదు. అది నిర్మాణాత్మకమైన విషయం.

"ఉద్రిక్తతను సడలించాలి. సదభిప్రాయాన్ని, మైత్రి భావాన్ని కలిగించాలి ద్వైపాక్షికంగా ప్రాంతీయాపరంగా ఆర్థికాదిరంగాలలో సహకారం పెంపొందాలి. అప్పుడే తత్సంబంధమైన దేశాలు పటిష్టం అవుతాయి."

ప్రధానికి విమానాశ్రయంలో మురార్జీ దేశాయ్, ఇతర మంత్రులు వీడ్కోలు చెప్పారు

మాస్కో ఆగమనం

భారతీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి లండన్ వెడుతూ నేడు మాస్కోవచ్చారు.

ఆమెకు విమానాశ్రయంలో ఉప ప్రధాన కిరిల్ మజూరోవ్, వికొలాయ్ బైబకోవ్‌లు స్వాగతం యిచ్చారు.

సాగర్ కోయిల్‌లో ఉద్రిక్త పరిస్థితి

డి.ఎం.కె. కార్యకర్త మృతి: పెక్కురుని అరెస్టు

నాగర్‌కోయిల్, జనవరి 5—

గత రాత్రి జరిగిన ఎన్నికల కొట్లాటలో డి ఎం కె కార్యకర్తగా చెప్పబడుతున్న వ్యక్తి మృతి నేటి ఉదయం ఇక్కడ ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది అయితే పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ మహాదేవన్ జోక్యం ఫలితంగా ప్రశాంత పరిస్థితి తిరిగి నెలకొంటున్నది.

ఇనస్పెక్టరు జనరల్ వివిధ పార్టీల నాయకులతో సంప్రతించి పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు.

పార్టీ పోస్టరు చేస్తున్న వ్యక్తిని ఇరు వర్గాల ధ్య జరుగుతున్న కొట్లాట సందర్భంగా నేలమీద ఎడపేసి తీవ్రంగా కొట్టగా అక్కడి కక్కడే మృతి చెందాడని పోలీసులు చెబుతున్నారు. కత్తిపోట్లకు గురి అయిన రెండవ వ్యక్తి తీవ్రంగా గాయపడినట్టు పోలీసులు చెప్పారు.

ఈ సందర్భంగా ఇరువురు వ్యక్తులను అరెస్టు చేశారు.

ఈ సంఘటనలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినవి కాని పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్, కలెక్టర్ జోక్యం చేసుకొని పార్టీల నాయకులతో చర్చలు జరిపి ఉద్రిక్తతను సడలింపజేశారు

ప్రశాంత పరిస్థితులను నెలకొల్పడంలో పార్టీల నాయకులు కూడా ఆసక్తికరంగా పోలీసులతో సహకరిస్తున్నారని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పత్రికా విలేకరులతో చెప్పారు

కార్యకర్త మరణం వదార సమోజనాలకు ఉపయోగించరాదని ఉభయ పక్షాల నాయకులు అంగీకరించినట్టు ఆయన చెప్పారు.

ప్రతిష్ఠితమైన వ్యక్తి అంత్యక్రియలు జరపడానికి ఊరేగింపుగా తీసుకెళ్ళే మార్గాన్ని ఖరీయినంత తక్కువగావుండేట్టు చూడాలన్న సూచనకు డి. ఎం. కె అంగీకరించినట్టు ఆయన వెల్లడించారు.

మదాసు మంత్రి శ్రీ గోవిందస్వామికి ఆకస్మికంగా సుస్తీ

నాగర్‌కోయిల్ ఆస్పత్రిలో క్రమంగా కోలుకుంటున్నారట

మదాసు, జనవరి 5— ఉప ఎన్నిక ప్రచార సందర్భంలో నాగర్‌కోయిల్‌లో వున్న మద్రాసు వ్యయసాయ మంత్రి శ్రీ ఎ. గోవిందస్వామి నేటి తెల్లవారుఝామున ఆకస్మికంగా వ్యాధిగ్రస్తులైనారని కన్యాకుమారికలెక్టర్ ముఖ్యమంత్రికి అందజేసిన సమాచారంవలన తెలుస్తున్నది.

శ్రీ గోవిందస్వామిని నాగర్‌కోయిల్ ఆస్పత్రిలో చేర్చారు అక్కడ ఆయనకు కొత్తగా రక్తం ఇచ్చారు.

కొంతకాలం క్రితం శ్రీ గోవిందస్వామి రక్తపు వాంతులు చేసుకొనగా ఇక్కడ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ కరుణానిధి శ్రీ నెడుంజెళియన్, శ్రీ ముత్తుస్వామి నాగర్ కోయిల్‌లోనే వున్నారు వారు ఆస్పత్రిలో శ్రీ గోవిందస్వామిని చూశారు

కాంగ్రెస్ తలపెట్టిన మరొక ఊరేగింపును రద్దు చేసినట్టు ఆయన చెప్పారు

ఈ సంఘటనతో కాంగ్రెసు కార్యకర్తలకు ఎట్టి సంబంధంలేదని కాంగ్రెస్ వర్గాలవారు చెబుతున్నారు.

కాంగ్రెసు కార్యకర్తలను అరెస్టు చేయడం సరికాదని కామరాజ్ అన్నారు.

కేరళలో త్వరలో కేంద్ర ప్రభుత్వ జోక్యం

తాను విన్నదానినిబట్టి అవసరమయ్యే సూచనలున్నట్టు శ్రీ నిజలింగప్ప ప్రకటన

త్రివేంద్రం జనవరి 5

"నేను విన్నదంతా నిజమైన పక్షంలో అతి త్వరలో ఇక్కడ (కేరళ) కేంద్రం జోక్యం చేసుకొనవలసి వస్తుం" దని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప అన్నారు.

ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాలు చెప్పారు, ప్రజలను దౌర్జన్య చర్యలనుంచి రాష్ట్ర ప్రభుత్వం రక్షించలేని పక్షంలో ప్రజలే తమను తాము రక్షించుకొనవలసి వస్తుందని ఆయన అన్నారు.

"ప్రజలను కాపాడని ప్రభుత్వం అధికారంలో వుండరాదు కేంద్రం ఈ విషయంలో అతి శ్రద్ధతో గమనిస్తున్నది. అవసరమైన వెంటనే చర్యలు గైకొనగలదు" అని ఆయన స్పష్టపరచారు.

కిచిడీ ప్రభుత్వాల వంటి మిశ్రమ ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనగలవని శ్రీ నిజలింగప్ప అన్నారు వీటివల్ల సుస్థిరత సాధ్యం కాదని కూడా ఆయన పేర్కొన్నారు.

అక్కడక్కడ దౌరన్య చర్యల గురించి వార్తలు వినబడుతున్నాయని అంటూ తాను వాటిని ఎదుర్కొనవలసి రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వైఖరి తనను సంతృప్తి కరంగా వున్నట్టు ఆయన చెప్పారు

ఏకక్షి ప్రభుత్వ స్థిరత పుండజాలదని హరియానా రాష్ట్రం సంఘటనలు ఋజువు చేశాయని దానిపై వ్యాఖ్యానించమని కోరగా ఆయన హరియానా చిన్న రాష్ట్రమని అక్కడ పరిస్థితులు చక్కబడుతున్నాయని పేర్కొన్నారు.

లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలన్ని కలసి రాష్ట్రంలోని పరిస్థితులను చక్కబరచడానికి ప్రయత్నించాలని శ్రీ నిజలింగప్ప చెప్పినప్పుడు ఒక విలేకరి ఈ విషయంలో మీరు కేరళలోని కాంగ్రెస్ తిరుగుబాటుదారులతో పొత్తు జరుపుకొనకూడదా అని ప్రశ్నించగా వారు మరల పార్టీలో చేరదలచుకుంటే అభ్యంతరపడనవసరం లేదని తాను సిద్ధమేనని అన్నారు. అయితే వారు ఎట్టి షరతులు కోరగూడదని ఆయన సూచించారు.

ప్రశ్న: మీరు ప్రజాస్వామ్య పార్టీలని అన్నప్పుడు అందులో మితవాద కమ్యూనిస్టులు కూడా వున్నారా?

శ్రీ నిజలింగప్ప: పాలం వారు మంచివారు వారికి ప్రజాస్వామ్యంలో కొంత విశ్వాసం వున్నది.

ఒరిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్, బెంగాలీ రాష్ట్రాలలో కాంగ్రెసు విజయం భాయమని ఆయన పేర్కొన్నారు.

నాగర్‌కోయిల్ నియోజకవర్గంనుంచి శ్రీ కామరాజ్ కూడా తప్పక విజయం సాధించగలరని ఆయన చెప్పారు.

త్రివేంద్రంలో కాంగ్రెస్ వాదుల బ్రహ్మాండమైన ఊరేగింపు

త్రివేంద్రం జనవరి 5— ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ టి. ఓ బావాయ కత్తాని జరిపిన వాదుయాత్ర పూర్తి అయే సందర్భంగా పన్ని ఇక్కడ జరిగిన బహిరంగ సభలో వేలాది ప్రజలు పాల్గొన్నారు. వీధులలో మార్గమంతా వ్రతిరేక నినాదాలు మిన్నుముట్టేలాయి. మూడుమైళ్ళ పొడవున జరిగిన ఊరేగింపులో వేలాది ప్రజలతోపాటు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప కూడా పాల్గొన్నారు

టీచర్ల సమ్మె విరమణ

ఉత్తర ప్రదేశ్‌లో

లక్నో, జనవరి 5— ఉత్తర ప్రదేశ్‌లో ప్రభుత్వం సహాయంతో నడిచే హైయర్ సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు 35 రోజులుగా జరుపుతున్న రవదికమైన సమ్మెను ఉపసంహరించుకొన్నారు.

మాధ్యమిక శిక్షక సంఘం రాష్ట్ర కార్యవర్గం, కార్యనిర్వాహణ సంఘం సంయుక్త సమావేశం నేడు ఆందోళన విరమించడానికి నిర్ణయించింది.

మాధ్యమిక శిక్షక సంఘం విజ్ఞప్తి మనవరింది డిసెంబర్ రెండవ తేదీన ఉపాధ్యాయుల సమ్మె ప్రారంభమైంది.

ఇరాన్ రాజుకు ఢిల్లీలో ఘనమైన వీడ్కోలు

పాలం విమానాశ్రయం వద్ద రాష్ట్రపతి, ప్రధాని, ఉపప్రధాని ప్రభృతుల హాజరు

ఢిల్లీ పౌరులు చూపిన ఆదరానికి షా ధన్యవాదాలు

న్యూఢిల్లీ, జనవరి —

ఇరాన్ షా, ఆయన సతీమణి ఫరా నేటి ఉదయం ఉదయపూర్‌కు బయలుదేరినపుడు రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు వారికి ఘనమైన వీడ్కోలు నిచ్చారు

నేటి ఉదయం లేత ఎండలో వందన సమర్పణ ఉత్సవం జరిగిన అనంతరం, ఆయన బయలుదేరు ప్రముఖులతో కరచాలనం చేశారు. తనకు, తనసతీమణికి ఢిల్లీ పౌరులు ఇచ్చిన స్నేహపూర్వక స్వాగతానికి ఆయన ధన్యవాదాలు సమర్పించారు.

"సుందరమైన ఈ దేశాన్ని సందర్శించే భాగ్యం మాకు కలుగజేసినందుకు రాష్ట్రపతికి భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపున్నాము. మన ఉభయ దేశాల మధ్య కొనసాగుతున్న స్నేహసంబంధాలు గట్టిపడడానికి మా ఎర్కటన దోహదం చేయగలదని నేను ఆశిస్తున్నాను" అని శ్రీ షా చెప్పారు.

"ఉభయ దేశాల మధ్య స్నేహ బంధాలను పటిష్ఠంచేసే పెక్కు అవకాశాలు నాకు గోచరించాయి ఇకముందు అదే మార్గంలో మన ఉభయులం పయనిస్తామన్న విశ్వాసం నాకున్నది" అని ఆయన అన్నారు.

ఇండియా దేశం, ఢిల్లీ ప్రజలు సర్వ సౌభాగ్యాలతో విరసిల్లగలదని కోరుతున్నాను అని ఆయన అన్నారు.

షా దంపతులు విమానాశ్రయంలోనికి రాగానే గౌరవ సూచకంగా 21 సార్లు తుపాకులు పేలినవి.

విమానాశ్రయంవద్ద రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఉప ప్రధాని శ్రీ మురార్జి దేశాయ్, మంత్రివర్గ సభ్యులు శ్రీయుతులు ఫకరూద్దీన్ అహ్మద్, దినేష్‌సింగ్, జె. ఎల్. హాథీ మేయర్ హన్స్‌రాజ్ గుప్తా, సేనాధిపతులు హాజరయి అతిథులకు వీడ్కోలు నిచ్చారు.

ఇండియాకు అమ్మోనియా ద్రవం సప్లయికి షా సూచన

న్యూఢిల్లీ, జనవరి 5— ఇండియా ఎరువుల ఉత్పత్తికి పనికివచ్చే అమ్మోనియా ద్రవాన్ని సప్లయి చేయడం గురించి ఇరాన్ షా నేడు ఒక సూచన చేసినట్టు తెలుస్తున్నది.

ఇండియా వాణిజ్య మంత్రి శ్రీ దినేష్ సింగ్‌తో ఆయన జరిపిన చర్చల సందర్భంగా శ్రీ షా ఈ సూచన చేసినట్టు తెలుస్తున్నది.

తమ దేశంలో సమృద్ధిగా దొరికే ఖనిజ వాయువును వృథావరచేకంటె దానిని అమ్మోనియా ద్రవంగా మార్చి ఇండియా వంటి దేశాలకు సప్లయి చేయడం ఉచితమని ఆయన అన్నారట.

ఇండియాలో ఎరువుల ఉత్పత్తి పెంచడానికి అమ్మోనియా ద్రవం బాగా పనికి వస్తుందని శ్రీ దినేష్‌సింగ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

ఉభయదేశాల మధ్య సహకారం పెంపొందించడానికి తగిన అవకాశాలున్నాయని శ్రీ షా అంగీకరించారు.

చండీఘర్‌లో షా బానో

చండీఘర్, జనవరి 5— నిన్న ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చిన ఇరాన్ రాజు సతీమణి షా బానోకు ఘన స్వాగతం లభించింది.

ఆమెకు విమానాశ్రయంలో హరియానా గవర్నర్ శ్రీ బి. ఎన్. చక్రవర్తి, పంజాబ్ గవర్నర్ డాక్టర్ డి.సి. పవాటే ప్రభృతులు స్వాగతం చెప్పారు.

పత్రికాస్వాతంత్ర్యం ఆవశ్యకత

పత్రికా స్వాతంత్ర్యం లేనిదే ప్రజాస్వామ్యం లేదని ఇరాన్ షా చెప్పారు. పత్రికలకు లైసెన్సు ఇచ్చే పద్ధతి ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచిదికాదని ఆయన అన్నారు.

కొన్ని దేశాలలో పత్రికా స్వాతంత్ర్యం హరించిపోయిందని. ప్రజాస్వామ్యానికి ఇది అగినివిధంగా సహాయపడలేదని ఆయన అన్నారు.

భారతీయ పత్రికా వ్యవస్థకు ఆయన వివాహ లరించారు.

మహోరమైన విమాన ప్రమాదంలో 52 మంది ప్రయాణీకుల దుర్మరణం

ఇరాన్ షా ఉదయపూర్ ఆగమనం

ఉదయపూర్, జనవరి 5— "తూర్పు వెనిస్"గా పేరుపొందిన ఈ నగరంలో 22 గంటలపాటు గడిపే నిమిత్తం ఇరాన్ రాజు, ఆయన సతీమణి ఫారా నేడిక్కడకు వచ్చారు.

లండన్ సమీపాన ఆఫ్ఘన్ బోయింగ్ ఇంటిమీద కూలిన విషాద సంఘటన

పదిహేను మంది బ్రతికి బయటపడినట్టు పోలీసుల వెల్లడి

లండన్, జనవరి 5—

ఆఫ్ఘన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన బోయింగ్-727 విమానం 67మంది ప్రయాణీకులతో నేటి ఉదయం కూలిపోయింది అది లండన్ సమీపాన గల గాత్విక్ విమానాశ్రయంలో దిగుతుండగా ఘోర ప్రమాదం జరిగింది

ఈ దుర్ఘటనలో కనీసం 52 మంది మరణించి వుంటారని ఇక్కడ పోలీసులు తెలియజేశారు.

దుర్గతికి లోనైన ఈ విమానం కాబూల్ నుంచి లండన్ వస్తున్నది.

ప్రమాదం వార్త తెలియగానే హుటాహుటిని దుర్ఘటన ప్రాంతానికి వచ్చిన అంబ్యులెన్స్ సిబ్బంది బ్రతికివున్న 15 మంది ప్రయాణీకులను వెంటనే ఆసుపత్రికి చేర్చారు.

ఇంటిమీద కూలిన విమానం

ప్రత్యక్ష సాక్షి శ్రీ డి. జీల్ ఈ ఘోర సంఘటన గురించి తెలుపుతూ. విమానాశ్రయానికి సమీపాన వున్న హార్లే పట్టణంలో గల తన ఇంటికి ఎదురుగా నల్గురు సభ్యుల కుటుంబం నివసిస్తున్న మరొక ఇంటిపై కూలిపోయినదని చెప్పారు.

విమానం చివరి భాగం పడిపోయిన ఇంటి శిథిలాలపై కనిపిస్తున్నదని. తాను ప్రమాదం నుంచి బ్రతికి బయటపడ్డ కొందరిని కాపాడానని ఆయన చెప్పారు.

ఒక చిన్న పాపను రక్షిస్తూ వుండగా తాను చూచినట్టు కూడా ఆయన తెలిపారు. బోయింగ్ విమానం కూలిపోగానే శిథిలాలు మంటలు లేచాయి. ఇరవై అయిదు అంబ్యులెన్స్‌లు హుటాహుటిని ప్రమాద స్థలికి చేరాయి. యాభై మంది పైగా అగ్నిమాపక దళం సభ్యులు మంటలను అర్పుతున్నారు.

విధ్వంసమైన ఇంటిలోనివారు మరణించినదీ లేనిదీ తెలియరాలేదని, మంటలు విస్తృత ప్రాంతానికి వ్యాపించాయని శ్రీ జీల్ చెప్పారు.

బ్రతికి బయటపడిన వారిలో హెచ్చు మందిని ఒకచోటనే పుంచారని. విమానం కెప్టెన్ కూడా బ్రతికి వున్నట్టు తాను భావిస్తున్నానని శ్రీ జీల్ అన్నారు.

పూర్తిగా బూడిదపాలైన గృహం

విమానం కూలినఇల్లు పూర్తిగా బూడిదపాలైనది. ఆ ఇంటిలో నల్గురు జీవిస్తూ వుండేవారు. అయితే శిథిలాల నుంచి ఒక పాపను రక్షించారు.

దుర్ఘటన జరిగిన చోటుకు మొట మొదట వెళ్ళిన వ్యక్తి శ్రీ ఎరిక్ హాంకిన్. ఆయన వయస్సు 58 సంవత్సరాలు, ఇంజనీరు. ఆయనఇల్లు అక్కడికి సుమారు 200 గజాల దూరంలోనేవున్నది. మొదటి పేలుడు విని మూడు నిమిషాలలోనే ఆయన అక్కడికి ఉరికారు.

శ్రీ హాంకిన్ ఇలా చెప్పారు:

"నేను పడకమీదనుంచి గబాలున ఎగిగంతువేశాను. కర్టెన్ క్రిందకు లాగి చూడగా కఠోరమైన పెద్ద పేలుడు విని పించింది.

"విధికి అవలవున్న ఒక ఇంటిలో నుంచి విప్పురావడంకనిపించింది. మంటలు పొలంలోకి వ్యాపించాయి. విమానం క్రిందికి వచ్చిన దిశకు అవి ప్రజ్వరిల్లాయి.

"నేను వెంటనే అక్కడికి పరుగెత్తాను. కాని, నేను దగ్గరికి వెళ్ళగానే మరొక పెద్ద పేలుడు జరిగింది నేను చేయగలిగినది ఏమీలేదని అనుకున్నాను. కొద్ది నిమిషాలకే పోలీసు వాహనం వచ్చింది."

హార్లేలోని దాకాంబే రోడ్డు సరిసర ప్రాంతాలలో పొగమంచు దట్టంగా క్రమ్ముకొని వున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది. అది పొలాలలోవున్న చెట్టుమీదగా, గుట్టల మీదగా ధూసుకొనిపోయి ఇంటిమీద కుప్పకా కూలిపోయింది.

చంద్రగోళ ప్రయోగాలతో వర్ధిల్లే వర్షంగా 1969

అమెరికా రోదసీ సంస్థ తలపెట్టిన కృషి

కేప్‌కెనెడీ జనవరి 5— అమెరికా రోదసీ పరిశోధన సంస్థ 1961 లో రెండు రంగాలలో తీవ్రమైన పోరాటాన్ని పాగించడవలసి వుండగలదని భావిస్తున్నారు, పెక్కు రోదసీ ప్రయోగాలను చేయడానికి అది సంకల్పించింది. చంద్రమండలంమీద మానవుని దింపి మానవచరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించదలచింది.

రెండవ వైపున తనకు కావలసిన విధులకోసం విక్సన్ ప్రభుత్వంపై పోరాటం జరపవలసివున్నది. చంద్రమండలం మీద మానవుని దింపడానికిమించిన ప్రయోగాలను జరపడానికి విధులను కేటాయించవలసిందిగా కాంగ్రెసును అది కోరనున్నది.

చంద్రమండలంమీద మానవుని దింపడంలో తమ సామర్థ్యంపట్ల రోదసీ పరిశోధన సంస్థ పూర్తిగా విశ్వాసయుక్తమైవున్నది, ఈ ఏడాదిలో రోదసీ కార్యక్రమాలపట్ల విక్సన్ ప్రభుత్వం, కాంగ్రెసు ఎంతవరకు శ్రద్ధ చూపగలవనే విషయాన్ని తెలుసుకొనడానికి ఈ సంస్థ కుతూహలంగా వున్నది.

తగినంతగా విధులు సమకూరకపోతే రోదసి రంగంలో రష్యాపై అమెరికా తన పై చేయిని విడబెట్టుకొనడం సాధ్యం కాదని భావిస్తున్నది. చంద్రమండలాన్ని, ఇతర గ్రహాలను జయించడంలో రష్యా అమెరికాకంటె ముందు కృతకృత్యురాలు కావచ్చు.

ఈ ఏడాదిలో చంద్రమండలం మీద మానవుని దింపే రెండు, మూడు ప్రయోగాలు చేయడానికి అమెరికా శక్తివంతమై వున్నది. కాని, చంద్రమండలం మీద శాశ్వతమైన స్థావరాన్ని నెలకొల్పడానికి కావలసిన జ్ఞాన సాధన సంపత్తిని సమకూర్చుకొనడానికి కావలసినన్ని విధులు ప్రస్తుతం లేవు.

కాగా, భూమి చుట్టూ 56 రోజుల పాటు పరిభ్రమించే వర్క్‌షాపు ఉపగ్రహాలను మనుష్యులతో ప్రయోగించడానికి నాసా సన్నాహాలు జరుపుతున్నది. ఈ ప్రయోగాలు 1971 లో ప్రారంభమౌతాయి.



ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సైన్సు జీవితం

మానవజీవితాన్ని అనంతంగా పొడిగించ వచ్చునట సిద్ధాంత రీత్యా, ఆచరణ రీత్యా కూడా ఇది సాధ్యమేనని ఒక సోవియెట్ ప్రొఫెసర్ ఇటీవల ప్రతిపాదించారు

మృత్యువనేది ప్రాణులకు సహజం కాదని, అనివార్యం కాదని, అది జీవరాసుల చరిత్రలో ఎప్పుడో మధ్యలో ప్రవేశించిన పరిణామమని, దాన్ని వారించవచ్చునని ఆ ప్రొఫెసర్ సిద్ధాంతం.

వినడానికి విచిత్రమైన సిద్ధాంతమే పుట్టుక గల ప్రతిజీవికి చావు తప్పదని మామూలుగా అందరు అనుకునే మాట "జాతస్య మరణం ధ్రువమ్"అని గీతా వాక్యం.

కాని, పుట్టిన ప్రతిజీవి తన మృత్యువును సాధ్యమైనంత కాలం వాయిదావేయాలని కోరుకోవడం సహజమే కావచ్చు ఒకవేళ అనంత జీవితాన్ని ఎవరైనా కోరుకుంటే అది దుర్లభమని తెలియడం వల్లనే కావచ్చు నిజంగా మనిషికి అనంత జీవితమే లభిస్తే అంత కంటె దుర్భరమైన శాపం మరొకటి వుండదు

శాస్త్రవేత్తలు ఇటువంటి విచిత్రమైన ఆలోచనలు ఎందుకు చేస్తారో ఒక్కొక్కసారి ఆశ్చర్యం కలుగుతుంది మనిషికి కావలసింది అనంతజీవితం కాదు; సుఖ జీవనం అంత కంటె ముఖ్యంగా కోరవలసింది సార్థక జీవనం.

పది మందికి ఉపయోగపడే జీవితం ఎంత స్వల్ప కాలికమైన సార్థకమే. ఎవరికీ కొరగాని జీవితాన్ని ఎన్ని వందల ఏళ్ళు పొడిగించినా వ్యర్థమే. సత్కర్మలతో కూడిన నూరేళ్ళ జీవితాన్ని కోరుకోవాలని మన ఉపనిషత్కారులు మానవునికి ఒక ఆదర్శాన్ని నిర్దేశించారు సుదీర్ఘ జీవితం, లేదా అనంత జీవితం కంటె ఆదర్శ జీవితమే కోరదగింది, తాను ఏ సంఘం మధ్య జీవిస్తున్నాడో ఆ సంఘాన్ని, దాని జీవితాన్ని మరింత సుఖమయంగా చేయడానికి చేతనైనదు చేయడం కంటె వేరే ఆదర్శ జీవితం ఏముంది ?

శాస్త్రజ్ఞుల కర్తవ్యం వ్యక్తి జీవితాన్ని అనంతంగా పొడిగించడం కాదు; మానవ సమాజ జీవితాన్ని అనంతంగా పొడిగించాలి; దాన్ని మరింత సుఖమయం చేయాలి

ఈ శతాబ్దం ఆఖరునాటికి ప్రపంచ జన సంఖ్య ఆరు వందల కోట్లు కానున్నది. ప్రస్తుతం ఈ సంఖ్యలో సగం కంటె ఏ కొంచెమో ఎక్కువగా వున్నప్పుడే, అత్యధిక సంఖ్యాకులకు జీవితం దుర్భరయాతనలతో గడుస్తున్నది, ఆహారం ఆరోగ్యం, నివాసం మరెన్నో సమస్యలు చాలవరకు అపరిష్కృతంగా మిగిలిపోయాయి వీటిని పరిష్కరించడానికి శాస్త్రవేత్తలు తమ ధీశక్తిని అంకితం చేయాలి

ప్రపంచ జనసంఖ్య వలెనే ఇండియా జనసంఖ్యకూడా ఈ శతాబ్దం ఆఖరు నాటికి రెట్టింపు కాబోతున్నది ప్రస్తుతపు జనానికే చాలినంతగా తిండి, గుడ్డ, నివాసం, ఆరోగ్య సదుపాయాలు తగు మాత్రపు జీవన ప్రమాణాలు భారత దేశం ఉత్పత్తి చేసుకోలేకపోతున్నది మరి మరొక ముప్పదేళ్ళలో నూరుకోట్ల జనానికి ఈ ప్రాథమిక సౌకర్యాలను కల్పించడం ఎంత బృహత్తర సమస్య ?

మొన్న బొంబాయిలో ఇండియన్ సైన్స్ కాంగ్రెసు 56 వ మహా సభలో ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రధాని ఇందిరా గాంధి మన శాస్త్రవేత్తలకు వారు నిర్వర్తించవలసిన ఈ కర్తవ్యాన్నే జ్ఞాపకం చేశారు. లేబొరేటరీలపై ప్రభుత్వం ఎంతో ధనం వ్యయం చేస్తున్నది ఈ వ్యయం ఫలితాలు, దేశంలో జరుగుతున్న శాస్త్ర పరిశోధనల ఫలితాలు ప్రజానీకపు నిత్య జీవితంలో కానరావడం లేదనే ఆందోళనను ఆమె వ్యక్తం చేశారు

1975–76 నాటికి ఇండియా జనాభాకు పదిన్నర కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు కావాలి మరొక పదేళ్ళలో — 1985 నాటికి — 20 కోట్ల టన్నులు కావాలి ఇదీ ఈనాడు మనల్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెరుగుతున్న జనాభాతో పెంచడానికి, ఇంకా ఇట్టివే ఇతర సమస్యల పరిష్కారానికి మన శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను వినియోగించాలి ఇందుకు వినియోగపడడం కంటె సైన్సుకు సార్థకత మరేముంది ?

పాడి పంటలు

ఆసియా దేశాలలో వ్యవసాయ విప్లవం

ఆసియా దేశాలలో 1965–1966 సంవత్సరాలలో సంభవించిన ఆహార కొరత విషయం జ్ఞాపకముంచుకొన్నవారికి ఈ దేశాలలో వచ్చిన వ్యవసాయ విప్లవం ఆశ్చర్యం కలిగించి ఉండవచ్చు. టర్కీ మొదలు ఫిలిప్పీన్స్‌దాకా–ఇండియా పాకిస్తాన్ వంటి కీలక దేశాలు సహా గ్రామీణ ప్రాంతాలలో వస్తున్న మార్పులను తక్కువగా అంచనా వేయటానికి వీలులేదు వరుసగా రెండు సంవత్సరాలపాటు అనావృష్టి సంభవించి నందువల్ల మొదట ఈమార్పు అంతగా పైకి కనిపించకపోయినా, ఇండియా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్‌లో ఇతర ఆసియా దేశాలలో కంటె కూడా బాగా వచ్చింది. ఇది తాత్కాలికమైన మార్పు కాదు. ఈ మార్పు కోసం వెనుకనుంచి ఏవి చేస్తున్న శక్తులు చాలా బలమైనట్టివి.

వెనుకబడిన దేశాలలో వ్యవసాయ విప్లవం ఆసియాలో ప్రారంభం కావడం అదృష్టం. ఇందుకు కారణం ఇవి జన సమ్మర్దం గల దేశాలు కావడం. ఈ దేశాలలో జనాభా పెరుగుదల రేటు అధికం కావడం. ఈ దృష్ట్యా చూచినప్పుడు ప్రపంచంలోని ప్రధాన లోగోళక ప్రాంతాలలో ఆసియా అసాధారణ ప్రాముఖ్యం గమనిస్తున్నది. ఎత్తిమ బరోపాలో జన సమ్మర్దం చాలా అధికం అయినప్పటికీ అక్కడ జనాభా పెరుగుదల రేటుతక్కువ. లాటిన్ అమెరికన్ దేశాలలో జనాభా శీఘ్ర గతిని పెరుగుతున్నప్పటికీ ఈ దేశాలలో చాలా ప్రాంతాలలో జనాభా చాల వల్పగా ఉన్నది. మొత్తం 330 కోట్ల ప్రపంచ జనాభా 56 శాతం ఆసియాఖండంలో ఉన్నది. చైనా మినహా తతిమ్మా ఆసియా దేశాలలో ప్రపంచ జనాభాలో మూడోవంతు (110 కోట్లు) నివసిస్తున్నది.

చారిత్రకంగా ఆసియా జనాభా పెరుగుతున్న కొందీ పంట భూముల విస్తీర్ణ కూడా పెరుగుతూ వస్తున్నది. యుద్ధానంతరం 1970 తరువాత ఏది సంవత్సరాలలో 1960తరువాత కొలది సంవత్సరాలు కొత్త భూములను సేద్యంలోకి తీసుకరావడం జరిగింది. అయితే అప్పటికే సాగులో ఉన్న భూమిలో ఉత్పత్తి పెరుగుదల అట్టే కనుపించదు. తత్ఫలితంగా ఆహారోత్పత్తి రేటు తగ్గిపోతుంది. జనాభావృద్ధి రేటుకు అది తగినట్టుగా లేదు.

1965, 1966 సంవత్సరాలలో భారత ఉపఖండంలో అనావృష్టి సంభవించడంతో ఏర్పడిన తీవ్ర పరిస్థితి ప్రపంచ దృష్టి [illegible] సోయను ఎంటలో దాదాపు అయిదోవంతు భారత దేశానికి సరఫరా చేసింది. అరు కోట్లమంది ప్రజలకు సరిపడినంత ఆహారం అమెరికా సహాయం చేసింది. కరువు నివారణకు ఈ సరఫరాలు దోహదం చేశాయి.

1968 వ సంవత్సరం మధ్యనాటికి ఆసియా దేశాలలో ఆహార రంగంలో సమ్మిశ్రకం కానంతగా మార్పులు వచ్చాయి. ఫిలిప్పీన్స్ తన ప్రధాన ఆహారం అగు బియ్యం ఉత్పత్తిలో 1968 నుంచి అంటే 65 సంవత్సరాలలో తొలిసారిగా స్వయం సమృద్ధి సాధించింది. గోధుమపంట విస్తీర్ణాన్ని చెప్పుకోదగిన స్థాయిలో విస్తరింపజేసిన ఇరాన్ ఈ సంవత్సరం గోధుమ ఎగుమతి ప్రారంభించింది. సీలోన్‌లో బియ్యం ఉత్పత్తి ఇంతకుపూర్వం రికార్డు ఎంటకంటె 13 శాతం పెరిగింది. ఈ దేశం పరిపంట విస్తీర్ణంతోపాటు ఉత్పాదనశక్తి కూడా పెంపొందింప జేసుకోగల్గింది.

ఇండియాలో ఈ సంవత్సరం 10 కోట్ల టన్నులు ధాన్యం ఉత్పత్తి కాగలదని అధికార అంచనా అనావృష్టి సంవత్సరం కంటె ఇది 32 శాతం అధికం. పూర్వ రికార్డుపటకంటె 1 % అధికం. ఈ సంవత్సరం అనుకూలమైన శీతోష్ణస్థితుల ఫలితంగా భారత ఉపఖండంలో ఉత్పత్తులు బాగా పెరిగాయి అయితే పూర్వ రికార్డు పంటను అధిగమించడానికి గల కారణం సాంకేతిక ప్రగతి సాధించడం. మేలురకం విత్తనాల వాడకం. ఇతోధికంగా ఎరువుల వాడకం. ఆధునిక సేద్యపు పద్ధతులు అవలంభించడం.

ఈ విధంగా ఉత్పత్తి అద్భుతంగా పెరగడానికి కారణమేమిటి? అనేక దేశాలలో ఉన్నత స్థాయిలో కొత్త రాజకీయ నిర్ణయాలు గావించడం. వ్యవసాయ రంగంలో స్వల్పకాలిక మార్పుల ప్రయోజనం ఉండదు అది సాధ్యమూ కాదు. కొత్త రాజకీయ వాతావరణం కారణంగా జాతీయ బడ్జెటు, విదేశీ మారక ద్రవ్యం, కేటాయింపులలో మంచి మార్పులు చేసుకోవడం జరిగింది. ఉదాహరణకు ఇండియా 1966–67 బడ్జెట్‌లో వ్యవసాయాభివృద్ధి ఎడ్డను మూడవ వంతు పెంచింది. తన విదేశీ ద్రవ్యంలో దాదాపు అయిదోవంతు ఎరువుల దిగుమతికి, ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికి కావలసిన యంత్రాల దిగుమతికి వినియోగిస్తున్నది. అలాగే టర్కీ ఈ చేయడం చేసుకొన్నది దిగుమతులలో అన్విటికంటె పెద్దది ఎరువులు. ఈ ఎగుమతులు తొలిసారిగా పిట్రోలియమ్. పెట్రోలియమ్ దిగుమతి దిగుమతికంటె మించి ఉన్నాయి. పాకిస్తాన్‌లో రెండేళ్ళ నాటికంటె ఎన్నో రెటు పెరిగింది 1970 నాటికి ఇది ఇంకా రెట్టింపు కావచ్చు.

ఇంతవరకు వ్యవసాయం విషయంలో శ్రద్ధ చూపని అనేక ప్రభుత్వాలు ఇప్పుడు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి ఇందుకు కారణం అమెరికా ఆహార సహాయ విధానం, ఆహార సహాయ ఒప్పందాలు స్వల్పకాలికమైనవి కావడం. ఒప్పందాలను పొడిగించడానికి సహాయం పొందే దేశాలు స్వయం సమృద్ధి సాధనకు కృషి చేయాలన్న షరతు పరిపంపడం, ఇందుకు దోహదమిచ్చాయి. అనేక ఆసియా దేశాలలో ఆహారధాన్యాలు ముఖ్యంగా బియ్యం కొరత సంభవించిన కారణంగా ధరలు బాగా పెరిగాయి. ఇట్టి పరిస్థితులలో మంచి విత్తనాలు, ఎరువుల వాడక ద్వారా ఉత్పత్తి పెంచినట్లయితే మంచి లాభాలు రాగలవని రైతులు గ్రహించారు.

వ్యవసాయంలో కొందరు పూర్తి అభివృద్ధి సాధించగా మరికొందరు ఇంకా ఎంతో చేయవలసి ఉన్నది. వ్యవసాయ వ్యవస్థ నేటి ఆధునిక విజయాలకు తగినట్టుగా పునర్నిర్మించడానికి గల కారణం అనేక సంవత్సరాలుగా అమెరికా సహాయ సంస్థ, వ్యవసాయ క్షేత్రాలనుంచి మార్కెట్లకు రోడ్లు అభివృద్ధి పరచటానికి, సేద్యపు నీటి సరఫరాలకు, వ్యవసాయ ఎత్తిధనకు, శిక్షణ అవసరమైన పెట్టుబడులు పెట్టి, సహాయంచేస్తూ ఉండడం, సేద్యపు నీటివనరులకు పెట్టుబడులు పెట్టిన ఫలితంగా నీటి సేద్యపుక్రింద భూమి విస్తీర్ణం బాగా పెరిగింది. ఆధునిక, సాంకేతిక వ్యవసాయానికి ఇది బాగా తోడ్పడుతున్నది. అధిక రాబడి సాధించాలంటే తగినంత నీరు, ఎరువులు అవసరం. గత దశాబ్దంలో యు. ఎస్. ఏ. ఐ. డి. అమెరికా వ్యవసాయశాఖ లాండ్‌గ్రాంట్ యూనివర్శిటీలు కలిసి సుమారు 4000 మంది ఆసియా వ్యవసాయ శాస్త్రజ్ఞులకు శిక్షణ ఇవ్వడానికి కార్యక్రమాలు అమలు జరిపాయి. ఈ కార్యక్రమాల ఫలితంగా వ్యవసాయదారులకు నూతన సాంకేతిక పద్ధతులను అందజేయడానికి తగినంతమంది నిపుణులు లభించారు.

ఎరువుల సరఫరా గత దశాబ్దంలో అనేక రెటు పెరిగింది. ఇందుకు కొంత కారణం స్థానిక ఉత్పత్తులు పెరగడం మరొక కారణం. ఎరువుల దిగుమతులు క్రమంగా పెరుగుతూ ఉండడం. నేడు అమెరికా అంతర్జాతీయ సహాయసంస్థ ఎరువుల దిగుమతులకు ప్రధానంగా ఆర్థిక సహాయం చేస్తున్నది. ఎరువుల ఉత్పత్తిదారులు, రవాణ అనుబంధ పారిశ్రామికులు వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. అమెరికా సహాయ సహకారాలతో ఇండియా, ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా తైవాన్ (జాతీయ చైనా) ఇరాన్, మలేసియాలలో ఎరువుల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నారు. ఇలా కొత్తగా ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణమవుతున్న ప్రాంతాలలో ఆహారోత్పత్తులు 2 కోట్ల 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండగలవని భావిస్తున్నారు. క్రిమి సంహారక ఔషధాలు, సేద్యపు పరికరాలు వంటి వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధికూడా ఆహారోత్పత్తుల వృద్ధికి తోడ్పడుతున్నది.

అన్విటికంటె అద్భుతమైన అభివృద్ధి అధిక రాబడినిచ్చే ధాన్యపు రకాలు శీఘ్ర గతిన విస్తృతి చెందడం ద్వారా జరుగుతున్నది. మెక్సికన్ గోధుమను ఆసియా దేశాలన్నిటిలోను పండిస్తున్నారు. రాకిఫెల్లర్ ఫౌండేషన్ ఇరవై సంవత్సరాల కృషి ఫలితంగా ఈ వంగడాలు అభివృద్ధి అయినాయి. ఫిలిప్పీన్స్‌లోని అంతర్జాతీయ బియ్యం పరిశోధన సంస్థ అధిక రాబడి నిచ్చే వరి వంగడాలు తయారు చేస్తున్నది. 1962కా రాకిఫెల్లర్ పోర్డు ఫౌండేషను ఈ సంస్థను ఏర్పాటు చేశాయి. ఉష, కోహ్ష మండలాలలో వరిపంట అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ ఇది. మొక్కజొన్న, జొన్న తదితర మెట్ట పైరుల అభివృద్ధికి ఇండియాలో కృషి జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ సహాయ సహకారాలను అందజేస్తున్నది. 1964–65 సంవత్సరాలలో కొన్ని వందల ఎకరాలలో మాత్రమే ఈ కొత్త వంగడాలను వేయగా, 1965–66 సంవత్సరాలలో ఈ పంటలు వేసిన విస్తీర్ణం 23,000 ఎకరాలు అయింది. 1966–67 సంవత్సరాలలో ఇది 40 లక్షల ఎకరాలైంది. 1967–68లో 2కోట్ల పైచిలుకు ఎకరాలు పెరిగింది. వచ్చే సంవత్సరంలో ఈ విస్తీర్ణం 4 కోట్ల ఎకరాల దాకా ఉండగలదనుకొంటున్నారు.

ఇందుకు అనేక కారణాలున్నాయి. కొత్త రకం వంగడాలు రాబడి రెట్టింపు పెంచుతున్నాయి. ఇవి పాత వాటి కంటె శ్రేష్ఠమైన వంగడాలు, అయినందువల్ల రైతులు శీఘ్రంగా వీటికి అలవాటు పడుతున్నారు. మరొక ముఖ్యమైన కారణం ప్రయోగక్షేత్రాలలో విజయవంతమౌతున్న ఈ రకాలు పొలాలకు బాగా పనికి రావడం, ప్రయోగక్షేత్రాలలో కంటె పెద్ద పెద్ద క్షేత్రాలలో ఈవంగడాలు హెచ్చు రాబడి నిచ్చినట్టు రైతులనుంచి వార్తలు వస్తున్నాయి.

ఇలాంటి మేలురకం విత్తనాలు లభించడంవల్ల ఆసియా దేశాలలో వ్యవసాయాభివృద్ధిలో జాప్యం తగ్గిపోయి శీఘ్రతర మౌతున్నది. పరిశీలన మీమిత్తం కొద్ది కొద్ది మొత్తాలలో దిగుమతి చేసుకోవడమనేది ఈ లక్ష్య సాధనకు దగ్గర మార్గం. ఇతరదేశాల మేలురకం విత్తనాల పరిశోధన ఫలితాలను ఆహార కొరత దేశాలు వినియోగించుకొంటున్నాయి. అంతటితో వారు ఆగిపోవటంలేదు. ఒక మేలుజాతి విత్తనం స్థానిక పరిస్థితులకు సరిపోతుందని రుజువైనట్టయితే, అభివృద్ధిపరచిన విత్తనాలను భారీ మొత్తాలలో దిగుమతి చేసుకొంటున్నారు. ఆ విధంగా కొన్ని సందర్భాలలో విత్తనాల కొరత నివారించుకోగల్గుతున్నారు.

1966లో ఇండియా 18,000 టన్నుల మెక్సికన్ గోధుమ విత్తనాలు దిగుమతి చేసుకొన్నది. ఇంతకుముందే ఉన్న దేశీయ విత్తనాలతో కలిపి వృద్ధిచేసిన ఈ విత్తనాలతో ఈ సంవత్సరం 80 లక్షల ఎకరాలలో గోధుమపంట వేశారు.

ఈ కొత్త రకాలు అనేక విషయాలలో విలక్షణమైనట్టివి.

వీటి కాడలు పొట్టివి. ఇందువల్ల పెద్ద ప్రమాణంలో ఎరువులను ఇవి పీల్చుకోగలవు. అన్ని స్థాయిలలోనూ ఈ పంట ఎరువులను బాగా స్వీకరించగలదు. పాత రకాలకంటె ఈ కొత్త రకం, నిర్దిష్ట ప్రమాణంలో వాడకంద్వారా అధిక రాబడి ఇస్తున్నాయి. ప్రత్యేక పరిస్థితులకోసం అమెరికా జపాన్ దేశాలలో తయారుచేసిన అధిక రాబడినిచ్చే తృణ ధాన్యాల వలెగాక, ఈ కొత్త రకాలను విస్తృతంగా వినియోగించవచ్చు.

కొత్తరకం వరి విత్తనాలు త్వరగా పంటకు వస్తాయి. 120 లేక 125 రోజులలోనే కోతకు వస్తాయి. పాత రకాలు కోతకు రావడానికి 150 మొదలు 180 రోజుల దాకా పడుతుంది. నీటి సరఫరా ఉన్నట్టయితే వీటిని ఎట్టి ఉద్యోగతలోనైనా సరే ఎండిదవచ్చు. తగినంత నీరు లభించే చోట ఇండియా, ఫిలిప్పీన్స్‌లో కొందరు రైతులు ఈ రకం విత్తనాలతో మూడు పంటలు పండిస్తున్నారు. బెట్ట సీజనులో వరికి తగినంతనీరు లభ్యంకాని పరిస్థితులలో రైతులు అధిక రాబడినిచ్చే మిశ్రమజాతి జొన్న, మొక్కజొన్న పండిస్తున్నారు. మూడు కాలాలు వరిగానీ, వరి, జొన్న, మొక్కజొన్న గానీ వేసినట్టయితే, భూమి పరిస్థితులనుబట్టి ఏడాదికి, ఎకరాకు ఎనిమిది టన్నులదాకా ధాన్యం పండుతుంది. జపాన్‌లో సగటున ఏడాదికి ఇంతకంటె 2 టన్నులు అధికంగా పండ్లు పండిస్తున్నారు. యూరోపా దేశాలలో ఏడాదికి ఎకరాకు ఇంతకంటె 2 టన్నులు తక్కువగా గోధుమ పండిస్తున్నారు. ఉత్తర భారత దేశంలోనూ, పాకిస్తాన్‌లోను మెక్సికన్ గోధుమ రకాలను ప్రవేశపెట్టడం ద్వారా ఏటా గోధుమ మొక్కజొన్న, రెండు ఎంటలు పండించడానికి వీలు కల్గింది. రాబీ (ఫసల) సీజనులో గోధుమ ఖరీఫ్ (వైం) సీజనులో మొక్కజొన్న పండిస్తున్నారు.

కొత్తరకం ఎంటలు ఉత్పత్తి పద్ధతులను మార్చడమే కాకుండా ఆర్థిక స్థితి గతులను కూడా మార్చి వేస్తున్నాయి. వ్యవసాయ విప్లవం తాలూకు ఆర్థిక పరిణామాలు ఇప్పుడిప్పుడే కనపడుతున్నాయి ఎరువులు, క్రిమిసంహారక ఔషధాలు ఇరిగేషన్ సౌకర్యాలు వంటి వాటి అవసరం బాగా పెరుగుతున్నది. కనుక ఇరిగేషన్ పరికరాలకు గిరాకీ వస్తున్నది. వర్తమాన వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలను పురోగామించవలసి ఉన్నది ఉదాహరణకు. ఎరువుల వాడకంవల్ల కలుతున్న ప్రయోజనం దృష్ట్యా దీనికి గిరాకి పెరుగుతున్నది. అయితే భవిష్యత్తులో కొత్తరకం వంగడాలు వాడకంలోకి వచ్చినప్పుడు, ఎరువుల వాడకం ప్రమాణం తగ్గవచ్చు. ఈ విత్తనాలు తక్కువ ఎరువుతో అధిక రాబడినిచ్చే గుణం గలవి.

అధికోత్పత్తి సాధనకు పెట్టే పెట్టుబడులు అధిక లాభాలు సంపాదించి పెడుతున్న కారణంగానూ, వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటైన ధరలు లభిస్తున్న కారణంగానూ, వ్యవసాయాభివృద్ధికి ఆధునిక సాంకేతిక పద్ధతులు ప్రచారం పెరుగుతున్న కారణంగానూ ఇంతకుముందు లేని గ్రామీణ అధారాలు ఉత్పత్తుల అభివృద్ధికి సమృద్ధిగా ఉపయోగపడుతున్నాయి. వ్యవసాయంలో పెట్టుబడుల ప్రమాణం పెరుగుతున్నది. ఎరువుల కొనుగోలుకు మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలు సాధించగల గొట్టపు బావుల నిర్మాణానికి, ఇరిగేషన్ పంపుల కొనుగోలుకు సైతం రైతులు విశేషంగా పెట్టుబడులు పెడుతున్నారు.

తక్కువ వర్షపాతం పంటకు వచ్చే వరి వర్షాకాలంలో కోతకు వస్తుంది. అందువల్ల పట్లు యంత్రాల సహాయంతో బదెట్టవలసి ఉంటుంది. అందువల్ల ధాన్యం అరబెట్టే యంత్రాలకు గిరాకి పెరుగుతున్నది. అలాగే తెగుళ్ళ మందులకు కూడా గిరాకి పెరుగుతున్నది, ఎకరాకు 1000 మొదలు 1500 పౌనులు రాబడి వచ్చేటప్పుడు ఈ మందుల వాడకం గిట్టుబాటుగా ఉండేదే కాదు. ఇప్పుడు ఎకరాకు సగటు రాబడి 3000 మొదలు 4000 పౌనులు దాకా ఉంటున్నది గనుక తెగుళ్ళ మందులు విస్తారంగా వాడుతున్నారు. తెగుళ్ళ మందులతోపాటు వీటిని ఉపయోగించే స్ప్రేయర్లకు, దస్టర్లకు కూడా గిరాకి పెరుగుతున్నది.

ఒకే సంవత్సరంలో అనేకపంటలువేయడానికి వీలు కల్గిస్తున్న కొత్తరకం విత్తనాలు ప్రవేశపెట్టిన కారణంగా వెంట వెంటనే దుక్కులు దున్నే నాటకు పొలాన్ని సిద్ధం చేయవలసి వస్తున్నది. ఇందుకుగాను ఎద్దులు దున్నపోతులకు బదులు రైతులు యంత్రాలను వాడుతున్నారు.

సేద్యపు పద్ధతులు ఆధునాతన మౌతున్న కారణంగా వ్యవసాయ కూలీల గిరాకి కూడా బాగా పెరుగుతున్నది. పూర్వం అయినట్టయితే ఒక్కసారి నాట్లు వేశాంటే పంట కోతకు వచ్చేంతవరకు పెద్దగా పని ఉండేది కాదు. ఇప్పుడు అలా కాదు. ఎప్పటికప్పుడు ఎరువులు వేస్తూ ఉండాలి. తెగుళ్ళ మందులు వాడుతూ ఉండాలి. కలుపు తీస్తూ ఉండాలి. పంటల సంఖ్య పెరుగుతున్నందువల్ల కూడా కూలీల అవసరం అధికమవుతున్నది. ఆసియా దేశాలలో తగినంతగా పనులు లేని వ్యవసాయ కూలీలు హెచ్చుగా ఉన్నారు. ఆధునిక సేద్యం వీరికి బాగా పనులు కల్పిస్తున్నది. ఆ విధంగా ప్రజల ఆర్థికపరిస్థితులు మెరుగు కావడానికికూడా ఇది దోహద మిస్తున్నది. అంతే కాకుండా కొన్ని గ్రామీణ ప్రాంతాలలో తొలిసారిగా కూలీల కొరత కనపడుతున్నది.

వ్యవసాయ శాస్త్రంలో వస్తున్న మార్పుల ప్రభావం సాంఘిక, ఆర్థిక పరిస్థితులపైన బాగా కనపడుతున్నది. కొత్త ధాన్యపు రకాలు పాత వాటికంటే నాణ్యమైనట్టివి గనుక. ఇవి "మార్పుకు ఇంజన్లు"గా పని చేస్తున్నాయి. బరోపాలో ఆ విధి గుంత్రం పారిశ్రామిక విప్లవానికి ఎలా దోహదం చేసిందో ఆసియాలో ఈ కొత్త రకం ధాన్యాలు వ్యవసాయ విప్లవానికిఅలా తోడ్పడుతున్నాయి.

కొత్త విత్తనాల వాడకంతో పాటు సేద్యపు పద్ధతులను కూడా మార్చుకోవలసి ఉన్నది. కొత్తరకపు సత్తువలు. ఆధునిక ఎరువులు వాడకంలోకి తీసుకు రావలసి ఉన్నది. ఒకప్పుడు ఋతుపవనాలతో కర్షకుల కార్యకలాపాలు ముడివడి ఉండేవి. ఇప్పుడు ఏడాదికి రెండు మూడు పంటలు పండించే పద్ధతి అమలులోకి రావడంతో పరిస్థితులు మారాయి. నేడు రైతులు కేవలం రైతులుగానే ఉండిపానవసరంలేదు. రైతులు కూడా వ్యాపార నైపుణ్యం అర్జించుకోవలసి వస్తున్నది. వ్యాపార పద్ధతులతో పాటు రైతులు ॥కుటుంబ నియంత్రణ॥ కూడా అమలు జరుపుకోవలసి ఉన్నది. ఆసియా దేశాలలో రైతులు వ్యవసాయ రంగంలో ఇట్టి విప్లవాన్ని సాధిస్తున్నారు.

ఈ మార్పుల వల్ల కొన్ని అవాంఛనీయ పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి. కొలదాదులు వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారు. భూకామందులు ఆధునిక సేద్యపు పద్ధతులు ఉపయోగించకొని ఉన్న భూములన్నిటినీ సొంతంగా సేద్యంచేసుకోటానికి పూనుకోవడంతో కొలుదారు రైతులు భూములు లేనివారౌతున్నారు. భూములు లేనివారి ఆదాయం కూడా కొంతవరకు పెరుగుతున్నప్పటికీ భూకామందులు భూములు లేని వారి మధ్య ఆర్థిక సాంఘిక అంతరం పెరుగుతున్నది. వ్యవసాయానికి మంచి సదుపాయాలు కల్గి, సారవంతమైన భూములు కలవారు — అలాంటి సదుపాయాలు లేనివారి మధ్య ఆర్థిక పరిస్థితు లో వ్యత్యాసం కనపడుతున్నది. సదుపాయాలున్నవారు తమ ఉత్పత్తులను మూడు నాలు రెట్లు పెంచుకోగలుతుండగా, అవిలేని వారు ఆధునిక సేద్యపు పద్ధతులు ఉపయోగించుకోగల శక్తి సాధించలేకపోతున్నారు. మార్కెట్లకు వెళ్లగల రైతులు బలపడుతున్నారు ఆర్థిక వాణిజ్య వ్యవహారాలలో తమకు అనుకూలమైన నిర్ణయాలు జరిగేట్టు ఎలుకబడి ఉపయోగం పగల్గుతున్నారు. ఆ విధంగా నేడు ఆసేక ఆసియా దేశాలలో వ్యవసాయ విప్లవం కొనసాగుతున్న గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ సంచలనం మమ్మరంగా కనపడుతున్నది.

ఇటీవల వ్యవసాయ రంగంలో కనపడుతున్న ప్రగతినిచూచి అదే చాలునని ఉపేక్షి చేయడం మంచిది కాదు. ఇంకా ఎన్నో క్లిష్ట సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి వ్యవసాయ పరతి. సేద్యపు నీటి నిద్వినియోగం, మొక్కల తెగుళ్లు, విదేశీ మారకద్రవ్యం, మార్కెటింగు, ధరల స్థిరీకరణ.

వ్యవసాయ పరికరాలు, ఎరువుల మందులు వంటి వాటిని ముఖ్యంగా పెద్ద రైతులు మాత్రమే ఎవరి సహాయమూ లేకుండా కొనగల్గుతారు. చిన్న రైతులు. సామాన్య రైతులు వీటిని కొనడమనేది వ్యవసాయ పరతి సౌకర్యాల మీద ఆధారపడి ఉంటుంది, అనేక ఆసియా దేశాలలో సన్నకారు మధ్యతరగతి రైతులు వ్యవసాయపు పెట్టుబడుల కోసంచాలా వరకుస్థానిక వడ్డీ వ్యాపారస్తులపై ఆధారపడటం జరుగుతున్నది. ఇందుకు వడ్డీలు అపరిమితంగా చెల్లించవలసి వస్తుంది. అందువల్ల ఈ రైతులు ఎరువులు క్రిమిమ్ములు వంటివి లాభదాయకంగా వాడలేకపోతున్నారు. ఇటీవల పరిశీలనల ప్రకారం ఇండియాలో, పాకిస్థాన్లలో కొన్ని ప్రాంతాలలో పరపతి సౌకర్యాలు లేనందువల్ల ఎరువుల కొనుగోలు తగ్గినట్టు కనిపిస్తున్నది,

అధిక రాబడి నిచ్చే కొత్త విత్తనాలతో సేద్యం చేయాలంటే తగినంత నీటి సరఫరాతోపాటు అతి సమృద్ధవంతమైన సేద్యపు నీటి వనరుల కంట్రోలు నిర్వాహణ పద్ధతులు అమలు జరపడం ఎంతైనా అవసరం. ప్రస్తుతం ఆసియా దేశాలలో మొత్తంపంట భూమిలో కొత్తరకం టొట్టి వెన్ను వరికి మూడోవంతు కంటే పనికిరాదు. వర్షాకాలంలో వరదలు రావటం. అధిక వర్షాలు పడటం. ఈ రకం వరి సేద్యానికి పనికిరాదు, నీరు తక్కువగా ఉన్న కాలవలసిన దానికంటె మించి ఉన్నా ఈ పంట దెబ్బ తింటుంది.

అంతేకాకుండా కొత్తరకం శాస్త్రీయ వంగడాలలో నాటిన వరికి స్థానికంగా వచ్చే తెగుళ్ళలో ఏది సోకినా పంటపూర్తిగా నాశనమైపోతుంది. ఒక శతాబ్దం క్రితం బర్లెండులో ఇలాగే జరిగి పైరు పూర్తిగా నాశనం కావడంతో పెద్దకడవు వచ్చింది. అయితే శాస్త్రీయంగా తయారౌతున్న వంగడాలు ఎన్నో ఉండటం వల్ల ఇంత ప్రమాదం సంభవించకపోవచ్చు అయా

(మిగతా 5 వ పేజీలో)

శ్రీ
లెస్టర్ ఆర్. బ్రౌన్

పంట ఖర్చు తగ్గింపులో భూసార పరీక్షల దోహదం

భూమి మానవునికి ప్రకృతి సమకూర్చిన గొప్ప కానుక. వ్యవసాయ ప్రయోజనాల కొరకు భూమి ఎంత సారవంతమయింది అనే విషయంపై కొంతకాలం నుంచి జరుగుతున్న పరిశోధన విదేశ వ్యవసాయ నిపుణులు నేల పరీక్షా కేంద్రములను దేశమంతటా నెలకొల్పి వ్యవసాయ పురోభివృద్ధికి అవసరమైన సాంకేతికాభివృద్ధి రైతాంగానికి అందజేశారు.

రైతాంగం పురాతన వ్యవసాయ పద్ధతులకు స్వస్తిచెప్పి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై చూపుతున్న ఆసారకృషి. శ్రద్ధ మనవ్యవసాయరంగంలో ఒక నూతన శకమును ప్రారంభించినదని చెప్పాలి.

నేలను ప

ఆసియా దేశాలలో వ్యవసాయ విప్లవం

(2 వ పేజీ తరువాయి)

పరిస్థితులకు తగిన వంగడాలను నాటుకోవడం ద్వారా ఇలాంటి ప్రమాదాలను అధిగమించడానికి అవకాశాలున్నాయి.

ఇప్పుడు లెట్ తరుణంలో వరివంట నీటి కొరత వల్ల పరిమితమౌతున్నది. భూగర్భజలాలను వినియోగించుకోవడం ద్వారా ఈ కొరత తీర్చుకోవచ్చు. కొన్ని ప్రాంతాలలో పాతశాతంగ అపారంగా ఉన్నది. ఇందుకు ఎంపుసెట్లు ఉపయోగపడతాయి వరి పండే ప్రాంతాల గుండా ప్రవహించే చిన్న చిన్న నదులూ, కాలువలు నుంచిగూడా పొలాలకు నీరు పెట్టుకోడానికి ఈ ఎంపు సెట్లు ఉపయోగపడతాయి. ఆ విధంగా ఇంత వరకు విడువయోగంగా ఉండిపోయిన జలధారాల ద్వారా వరిసైరు విస్తీర్ణం బాగా పెంచుకోడానికి అధిక రాబడిచ్చే వంగడాల ద్వారా అధికోత్పత్తి సాధించడానికి అవకాశాలున్నాయి. వర్తమాన దేశాలలోసాయిక ఎరువుల ఉత్పత్తికి పనికి వచ్చే ఫాస్ఫేటు ముడి ఖనిజం, పొటాస్, సల్ఫర్, నేచురల్ గాస్ (నెప్తా) వంటి ముడి సరుకుల కొరత ఉన్నది. ఎరువుల వినియోగం పెరుగుకున్న కారణంగా ఈ ముడి పదార్థాలు దిగుమతి చేసుకోవడానికి అనేక దేశాలు విదేశీ మారక సమస్యను ఎదుర్కొనవలసి వస్తున్నది. విదేశీ మారక కొరత కారణంచేత ఇండియావంటి దేశాలలో వ్యవసాయాభివృద్ధికి అవరోధాలేర్పడుతున్నాయి

ఇంతకంటె తీవ్ర సమస్యలు మరికొన్ని ఉన్నాయి. వ్యవసాయోత్పత్తుల అమ్మకానికి తగినంతగా మార్కెట్ సౌకర్యాలు లోపించడం ఇందులో ఒకటి ఇటీవలి ఉత్పత్తి విషయంలో హెచ్చు శ్రద్ధ తీసుకొంటున్నారేగాని. మార్కెట్ల విషయం స్మరించడం జరుగుటలేదు. ఇదువల్ల వ్యవసాయరంగంలో పూర్తి పరిణామం సాధించలేకపోతున్నారు. గత దశాబ్దంలో బొంబాయి, మద్రాసు, కలకత్తా కరాచీ, కొలంబో, జకార్తా వంటి పెద్ద పెద్ద కోస్తానగరాలు ఆహార ధాన్యాల దిగుమతులపై హెచ్చుగా ఆధారపడడం జరిగింది. ఆహారోత్పత్తులలో స్వయం సమృద్ధి సాధించినంత మాత్రాన చాలదు ఈ దిగుమతులను అన్ని నగరాలలో పంపిణీ చేయగల మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ఎంతైన అవసరం. ఇందుకు గాను గ్రామీణ ప్రాంతాలనుంచి నగరాలకు మంచి మంచి రోడ్లు నిర్మించాలి. స్టోరేజి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి వ్యవసాయోత్పత్తులు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎక్కడికి అక్కడ బదిలవాణా అయేటట్లు చేసుకోవాలి.

పరు అసియా దేశాలు వచ్చే కొలది సంవత్సరాలలోనే వ్యవసాయ దిగుమతులను ఎగుమతి చేసే స్థితికి రాగలవు. అలాంటి టప్పుడు గ్రామీణ ప్రాంతాలనుంచి ఈదిగుమతులను తరలించడానికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. గిడ్డంగులు నిర్మించుకోవాలి. పరుగులను వెంట వెంటనే ప్రమంద మార్కెట్లకు తరలించే ఏర్పాట్లన్నీ చేసుకోవాలి. ఆసియా దేశాలలో ఎగుమతులకు తగినంతగా ఉత్పత్తి పెరిగినట్లయితే జపాను, యూరోపియన్, ఎకనామిక్ కమ్యూనిటీ దేశాలపై ఒత్తిడి ఎక్కువ అవుతుంది. పరుగుల అధికాలంలో ధాన్యోత్పత్తికి సబ్సిడీలు ఇస్తున్నారు. ఆసియా దేశాల ధాన్యం ప్రపంచ మార్కెట్లకు వచ్చి చేరినట్లయితే ఈ సబ్సిడీలను ఎత్తివేయవలసి వస్తుంది.

ఇంకా సమస్యలు ఉన్నప్పటికి ఆసియాలో వ్యవసాయ విప్లవం కొనసాగుతున్నది. కొత్తరకం ధాన్యాలు ఉష్టదేశాల వ్యవసాయోత్పాదన కిత్తులను పెంచి తీస్తున్నాయి శీతల మండలాలలో జరిగే ఉత్పత్తికి సమానంగా ఈ ప్రాంతాలు చేరుకోబోతున్నాయి. నేడు అనేక ఆసియా దేశాలలో కొనసాగుతున్న వ్యవసాయ విప్లవం లాటిన్ అమెరికా ఆఫ్రికా దేశాలలో కూడా రావచ్చు.

అనేక ఆసియాదేశాల ఆర్థిక వ్యవస్థల్లో వ్యవసాయ రంగం మూడోవంతు నుంచి సగంవరకుఉన్నది. 1960-70మధ్యలో వ్యవసాయోత్పత్తులలో పదునైదు శాతం అభివృద్ధి వచ్చేకొలది సంవత్సరాలలో నాలుగైదు శాతం దాకా పెరగవచ్చు. అయితే అదనపు ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించవలసి ఉంటుంది దీని ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది, అల్లా పెరిగినప్పుడు వ్యవసాయేతర రంగంలో కూడా అభివృద్ధి సాధించడానికి వీలౌతుంది. మొత్తంమీద మామూలు కంటే ఆర్థికాభివృద్ధి రేటు అధికంగా ఉంటుంది ఆసియాలో ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవసాయ విప్లవం విజయవంతమైనట్లయితే రెండవ ప్రపంచ యుద్ధానంతరం బరోపా పునర్నిర్మాణానికి తోడ్పడిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమం తరువాత ఇదే చెప్పుకోదగ్గ సంఘటన కాగలదు.

అయితే ఆహారం-జనాభా సమస్యా పరిష్కారానికి ఈ వ్యవసాయ విప్లవం ఒక్కటే తుదిపరిష్కారం కాజాలదు. ఇందుకు తోడు కట్టుదిట్టమైన కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అమలు జరుపుకోవలసి ఉన్నది. ప్రస్తుతం ఆహార కొరత గల పెద్ద దేశాలలో అనుకొన్నట్టుగా, ఈ సమస్య కొంతవరకు పరిష్కారమైనట్లయితే, ఇంకను ముందునుంచే అమలు జరుపుతున్న ఇతర అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రభుత్వాలు అధికంగా శ్రద్ధి చూపడానికి అవకాశముంటుంది. వచ్చే కొలది సంవత్సరాలలో ఆహార సహాయపు అవసరం బాగా తగ్గే అవకాశం ఉన్నప్పటికి, వ్యవసాయాభివృద్ధికి పనికివచ్చే సహాయపు అవసరం బాగా పెరిగి తీరుతుంది వ్యవసాయ అభివృద్ధి ముమ్మరం అవుతున్న కొలది సాంకేతిక సహాయపు అవసరం కూడా పెరుగుతుంది వ్యవసాయ వాణిజ్యంలో విదేశీ ప్రత్యేమేటు పెట్టుబడుల అవసరం కూడా బాగా పెరుగుతుంది. నేడు రైతులు ఎరువులు, క్రిమిఘ్నులు సేద్యపు పరికరాల కోసం ఎగబడుతున్నారు గనుక ఈ రంగం బాగా అభివృద్ధి కావలసి ఉన్నది.

ఆసియా దేశాలలో వ్యవసాయ ప్రగతి ద్వారా లభించగల ఆర్థిక ప్రయోజనాలు స్పష్టంగా కనపడుతున్నాయి. అయితే ఇతర కిష్ట సమస్యల పరిష్కారానికి తాము సమర్థులమన్న విషయాన్ని ఆ దేశాలలోని ఆధునిక నాయకులు వెంటనే గ్రహించలేక పోతున్నారు. ఇట్టి అత్మ విశ్వాసం ఆ నాయకులు కల్గినట్లయితే తమ ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పరచే శక్తి ఆధునిక సాంకేతిక విజ్ఞానానికి కలదన్న వారి విశ్వాసం దృఢం కాగలదు

(ఫారిన్ ఎఫేర్స్ పత్రిక సౌజన్యంతో)

"ప్రజలను ఐక్యపరచే శక్తిగా భాషలు"

హైదరాబాద్ సభలో కేంద్ర మంత్రి శ్రీ కె. కె. షా రు. 15 లక్షలు మంజూరు

నరసన్నపేట సభలో వెల్లడి

అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. జనవరి 4—ప్రజలను విభజించే విధంగా భాషలు అడ్డంకులుగా వుండ కూడదని. కాని వారిని ఐక్యపరచే శక్తిగా వుండాలని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీ కె. కె. షా నొక్కి చెప్పారు.

ఒకరొకరులు అవగాహన చేసుకొనడానికి ఒక భాషనుంచి మరి ఒక భాషలకి తర్జుమా ప్రధాన మార్గంగా వుంటుందని కూడా ఆయన చెప్పారు.

ఇంగ్లీషులోకి తర్జుమా చేసిన ఆధునిక తెలుగు చిన్నకథల సంపుటిని ఆవిష్కరిస్తూ శ్రీ షా ఈ విషయం చెప్పారు. బొంబాయికి చెందిన శ్రీ వాడేవు ఎతింజలి, శ్రీ ఎ మురళీధర్‌లు తెలుగు కథలను ఇంగ్లీషులోనికి తర్జుమా చేశారు. ఈ ఆవిష్కరణోత్సవం నేటి సాయంత్ర ఇక్కడ ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో జరిగింది.

హఠాత్తుగా శ్రీ షా గత రాత్రి ఢిల్లీ వెళ్ళినందున ఆయన ప్రసంగాన్ని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. సేన్ చదివాడు.

ఈ ఉత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాల్‌రావు ఎక్బోటే అధ్యక్షత వహించారు. అనేక మంది రచయితలు పండితులు ఈ సభకు హాజరయ్యారు

జాతీయోద్యమానికి రూపం కల్పించడంలో తెలుగు సాహిత్యం పాత్ర చెప్పుకోదగినదిగా వుందని శ్రీ షా చెప్పారు. గురజాడ అప్పారావు నుంచి ఇప్పటివరకు అధునాతన తెలుగు సాహిత్య ఉద్యమ చరిత్రను తెలియజేసి, కొద్దిమంది తెలుగు కథాకారులు రచయితలు, అంతర్జాతీయ కథాపికం పోటీలలో బహుమతులు సంపాదించి భారతీయ సాహిత్య ప్రతిష్టను పెంచారని కేంద్ర మంత్రి తెలియజేశారు. పద్మరాజు, బి. సూర్యారావు పేరులను ముందు తరాలవారు కూడా గుర్తుపెట్టుకుంటారు. ప్రముఖ రచయితలైన శ్రీ నార్ల, శ్రీ శ్రీపాణి, శ్రీ కుటుంబరావు, శ్రీ రాచకొండ, శ్రీ శిశులు గోపీచంద్‌లను తరాలవరకు జ్ఞప్తి యందు చుకుంటారని కూడా ఆయన చెప్పారు.

శ్రీ ఎక్బోటే మాట్లాడుతూ, వివిధ భారతీయ భాషలలోని రచనలను లింకు భాషలోనికి అనువదిస్తే, భారతీయ సాహిత్యం మొత్తంగా సంపన్న వంతమౌతుందన్నారు.

సమాచార శాఖ కార్యదర్శి శ్రీ బి. కె. రావు గ్రంథకర్తలు చేసిన కృషిని కొనియాడారు. సన్నయ్య దగ్గరనుంచి తెలుగు రచయితలందరూ అనువాదాలలో విముగ్నులై వున్నారన్న అవవాదును ఇది రూపుమాపుతుందన్నారు:

సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అందరికి ముందు స్వాగతం చెబుతూ. గ్రంథకర్తల కృషిని కొనియాడారు.

శ్రీ పతంజలి తమ కార్యక్రమాన్ని వివరించగా, శ్రీ మురళీధర్ కొంతమంది రచయితలను పరిచయం చేశారు.

శ్రీ కె. రాఘవగోపాలరావు వందన సమర్పణ చేశారు.

సికింద్రాబాద్—విజయవాడల మధ్య ఎక్స్‌ప్రెస్

వచ్చే ఏప్రిల్ నుంచి ప్రారంభించే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4—విజయవాడకి సికింద్రాబాద్‌ల మధ్య వచ్చే ఏప్రిల్ నుంచి ఎలాగ ఎక్స్‌ప్రెస్ నడుస్తుంది. అ సెక్షన్‌లో వాణిజ్యపు రైళ్ళను రద్దు చేసి వాటి స్థానే ఈ ఎక్స్‌ప్రెస్ నడుపుతారు.

ఈ విషయాన్ని చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. ఎ. ఉదయనే దిక్కడ జరిగిన దక్షిణకేంద్ర రైల్వే మండల రైల్వేజీలర్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్ బండి వేగాన్ని పెంచాలన్న ప్రతిపాదన వుందని కూడా ఆయన చెప్పారు.

ఎలిక్ కాల్ ఆఫీసుల నుంచి టెలిఫోన్ చేయడానికి ఎదిపైసల నాణాలను మాత్రమే వాడాలని తంతి తపాలాశాఖ ప్రకటించింది.

నగిరికటకం ఛానల్ విస్తరణ పథకానికి రు. 15 లక్షలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నగిరికటకం ఛానల్ విస్తరణ పథకానికి ప్రభుత్వం రు. 15 లక్షలను మంజూరు చేసినట్టు, త్వరలోనే పని ప్రారంభించనున్నట్టు మొన్న ఇక్కడ శ్రీకాకుళం జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ గొర్లె శ్రీరాములునాయుడు వెల్లడించారు.

రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి శ్రీ వల్లూరు బసవరాజు మొన్న ఇక్కడ బహిరంగసభలో ఉపన్యసిస్తూ, శ్రీకాకుళం జిల్లాలో ఏర్పడిన వర్షాభావం, తుపానులకు నష్టపడినవారికి ప్రభుత్వం నుంచి తీసుకుంటున్న సేవా సహాయం తాత్కాలికమే గనుక, ఇలాంటి పరిస్థితి తట్టుకోడానికి శాశ్వతమైన నివారణ కార్యకలాపాలను చేపట్టవలసివున్నారు.

వంశధార—నాగావళి సముద్ర ప్రాంతాలలోని భూగర్భంలో నీరు కలదని సాంకేతిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారని, ఈ నీరును అధునిక పద్ధతులలో బయటకు తీసి వ్యవసాయదారులకు సహాయ పడవలసిన, గొట్టపు బావులను ప్రభుత్వమే త్రవ్వించి, రైతులకు సరఫరాచేసి, నీటిమున్న వేయవలసిన ప్రభుత్వం ఆలోచనలో కలదని మంత్రి వాక్రుచ్చారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బొద్దేపల్లి రాజగోపాలరావు శ్రీకాకుళం జిల్లాలో ఇంతవరకు జరిగిన, జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలపాలను సమీక్షించారు.

స్వతంత్రపార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ కిమ్మాజగన్నాథం మాట్లాడుతూ, తుపాను బాధితులకు జరుగుతున్న సహాయ కార్యక్రమాల ఎట్ల తమ సంతృప్తిని వెలిబుచ్చారు.

శ్రీ టి.ఎన్.గుప్త తొలుతమంత్రికి స్వాగతం ఎలికాడు. శ్రీ జి.ఎల్.నాయుడు చివరిలో వందన సమర్పణం కావించారు. నరసన్నపేట పంచాయితి సర్పంచ్ మంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు.

జిల్లా కలెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి, తదితర అధికారులు. శాసనమండలి సభ్యులు శ్రీ రహమాన్ ఖాన్, పార్లమెంటు సభ్యులు కర్రి నారాయణరావు. శాసనమండలి సభ్యులు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు కూడా మంత్రి శ్రీ వి. బి. రాజుఎంట వచ్చారు.

"భారత్ కృషిక్ సమాజ్ స్వార్థపరుల సంస్థ"

శ్రీకాకాని వెంకటరత్నం వ్యాఖ్య

ఏలూరు, జనవరి 5— భారత్ కృషిక్ సమాజ్ "స్వప్రయోజనపరుల సంస్థ" అని దానికి దూరంగా వుండాలని ప్రదేశ్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం కాంగ్రెసువారికి సలహా ఇచ్చారు

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యుల నుద్దేశించి ఆయన ప్రసంగిస్తున్నప్పుడు, భారత్ కృషిక్ సమాజ్‌కి ఇప్పటి రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఒకప్పుడు అధ్యక్షులు అని సూచించగా అయినప్పటికి తన ప్రకటనలో మార్పులేదని శ్రీ వెంకటరత్నం అన్నారు.

కాంగ్రెసువారు కిసాన్ కాంగ్రెసును పటిష్టం చేయాలని, దానిద్వారానే కృషి చేయాలని అన్నారు.

హుజూరాబాద్ సమితి గ్రామంలో హరిజన దినోత్సవం

కరీంనగరం, జనవరి 5— హుజూరాబాద్ సమితి కందుగుర్తు గ్రామంలో ఇటీవల హరిజన దినోత్సవాలు జరిగాయి.

శ్రీ సి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

ఉత్సవాలను కలెక్టర్ 64 మంది హరిజనులకు వివేశన స్థలాలను ఇవ్వడంద్వారా ప్రారంభించారు.

హరిజన సంక్షేమంకోసం ప్రభుత్వం అనేక సదుపాయాలు చేస్తున్నదని వాటి సద్వినియోగాన్ని ఉపయోగించుకొనవలసిందని ఆయన హితవు చెప్పారు.

తమలో తమకు గల కులవిభేదాలను విస్మరించాలని, అవి అగ్రతాళులుగా పిలువబడుతున్న వాటిలో కలవడానికి అటంక పరచుతున్నాయని కలెక్టరు శ్రీ మాల కొండయ్య అన్నారు.

హరిజన సంక్షేమంకోసం ప్రభుత్వం గైకొన్న వివిధ చర్యలను శ్రీ పి. నరసింహారావు వివరించారు.

తొలుత ప్రతి కుటుంబానికి వందరూపాయలు గృహనిర్మాణ పరికరాలను కలెక్టర్ ఇచ్చారు.

శ్రీఎన్. శ్రీనివాసరావు మృతికి రాజోలులో సంతాప సభ

రాజోలు, జనవరి 5—హరిజన నాయకులు. కాంగ్రెసు ప్రచారక కార్యకర్త, మాజీ శాసన సభ్యులు శ్రీ నంబూరి శ్రీనివాసరావు మరణానికి స్థానిక ప్రాతికేయులు శ్రీ బోయిఛీమన్న అధ్యక్షతన మొన్న సానుభూతి సభను జరిపారు. శ్రీ యుతులు గోపరాజు సుందరరావు ఎన్.వి, రామలక్ష్మి యర్రాగడ సత్యనారాయణమూర్తి ప్రభృతులు ప్రసంగిస్తూ కీర్తిశేషుని జీవితంలోని ముఖ్యఘట్టాలు సంస్మరించారు.

భీమవరంలో పాఠశాలకు స్థలం దానం

మునిసిపాలిటీచే భవనం నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జనవరి 5—స్థానిక రెండవ వార్డులో సుమారు ముప్పదిసేల రూపాయల కిమ్మత గల స్థలాన్ని శ్రీ గాలి వెంకటస్వామి నాయుడు సోదరులు పురపాలక సంఘానికి దానం చేశారు. మునిసిపాలిటీవారు అక్కడ ప్రాథమిక పాఠశాల భవనాన్ని నిర్మించారు. మొన్న మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ తలవర్తి నరసింహారావు. "గాలిరామయ్య మునిసిపల్ ప్రథమిక పాఠశాల భవనం" అనే పేరుగలదానికి ప్రారంభోత్సవం కావించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యనారాయణరావు గాలి రామయ్య చిత్రాన్ని ఆవిష్కరించారు.

సర్వ శ్రీ ఎం రామంగరాజు, జె పి. ప్రసాద్, ఎ. వి. వెంకట్రావు, టి. జగన్నాథ స్వామి, వి. శ్రీమన్నారాయణ, సోదూరి జొగియ్య, ప్రభృతులు గాలివారి ఉదారతను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

మునిసిపల్ ఇంజనీరు శ్రీ కె. సత్యనారాయణ పాఠశాల భవనానికి రు 23 వేలు వర్చయినట్టు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ గాలి రామయ్య చిత్రాన్ని చిత్రించిన కుమారి శలాపద్మను గాలి వెంకటస్వామినాయుడు సోదరులు సత్కరించి డాక్టరు సుభద్రాదేవి ద్వారా సూనాన వస్త్రాలను, బంగారు గాజులను బహూకరించారు, కుమారి పద్మ ప్రతిభా విశేషాలను శ్రీ అంకాల వెంకటసుబ్బారావు ప్రశంసించారు.

స్వీయ కవితా గానం

రాజోలు, జనవరి 5—స్థానిక శ్రీ వి. ఎస్. కృష్ణా ప్రభుత్వ కళాశాల "సాఫ్ కబ్బు"కు చెందిన కళాశాల ప్రధానాంధ్రాధ్యాపకులు కుక్కుచేశ్వరావు అధ్యక్షతన శ్రీ బోయిఛీమన్న, "అశోకవనమున శ్రీరాముడు" అనే స్వీయ కావ్యగానం చేశారు. కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్, ప్రత్యేకాధికారి శ్రీ అర్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

వల్లాలు:బస్తీలు

సంద్యాల : స్థానిక స్టేట్ బ్యాంకి లోకల్ ఇంప్లిమెంటేషన్ కమిటీవారు శ్రీ మద్దులపల్లి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిని, శ్రీ గొట్టిముక్కల గోపాలశాస్త్రిని, అనుమర్ల వెంకటశేషకవిని మహోన్నత పాఠశాలలో ఇటీవల సన్మానించారు. శ్రీ సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు, కవుల పాండిత్యాన్ని ప్రశంసిస్తూ శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్య. శ్రీ వై. వి. రమణారెడ్డి మాట్లాడారు. శ్రీ ఎం. రామచంద్రారెడ్డి వందన సమర్పణం చేశారు.

మద్దిపాడు : ఇలపావులూరులో ఇటీవల విద్యుద్దీపాల ప్రారంభోత్సవం సందర్భంగా బహిరంగ సభ జరిగినది. కాసన సభ్యులు శ్రీ చింతా రామచంద్రారెడ్డి విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ తాడి యల్లమంద అధ్యక్షత వహించారు.

దేవరకోట : పంచాయితీ సమితి ఎరిమెంటరీ పాఠశాలలో ఇటీవల గ్రామ ఇంప్రూవుమెంటు కమిటీ వారు మొవ్వ రేంజి స్కూళ్ళ జూనియరు డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ ఎ రంగారావు అధ్యక్షతన పాఠశాల బాలబాలికల ఆటలపోటీలను ప్రారంభించారు. గెలుపొందిన బాలబాలికలకు పంచాయితీ సర్పంచ్ శ్రీ దోనేపూడి చలమయ్య బహుమతి ప్రదానం కావించారు.

సంతమాగులూరు : పశు వైద్యశాల భవనానికి సమితి అధ్యక్షులు శ్రీ చింతా వీరయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

కొయ్యలగూడెం : ఎ. పోలవరంలో ఇటీవల హరిజన దినోత్సవం సమితి అధ్యక్షాన జరిగినది. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పై. ఎల్. నరసింహం అధ్యక్షతన సభ జరిగినది. సభలో శ్రీ పి. జె. రత్నం, శ్రీ మహమ్మద్ బేగ్, శ్రీమతులు బేగం, మాణిక్యం, సుశీల, సరోజని ఉపన్యసించారు. సర్పంచ్ శ్రీ బచ్చు వెంకట సీతారామారావు ఉత్తమ, ఆరోగ్యకరమైన పిల్లలకు బహుమతులను పంచిపెట్టారు.

మెంటాడ : విశాఖ జిల్లా మెంటాడలో రమణ మహర్షి శత జయంతి మొన్న శ్రీ ఎం. కృష్ణమూర్తి భవనంలో జరిగినది. గ్రామ పెద్దల సహకారంతో స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. నారాయణరావు, డాక్టరు కె. సుదాకర్, ఫారెస్టు గార్డు శ్రీ పి సూర్యనారాయణరాజు ఇంకా కొందరు భక్తులు కలసి జయంతి మండలిగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎక్కిలి: సమితి జనసంబంధశాఖ సౌజన్యంతో ఇటీవల ఎక్కిలిలో ఏర్పాటు చేసిన యాత్రాపారోత్సవం సందర్భంగా 15 మంది యాత్రికులు, టూరిస్టుబస్సులో పూరి, భువనేశ్వరం, కోనార్క, సాక్షిగోపాలం, ఉదయగిరి, ఖండగిరి, కలకత్తా మొదలయిన యాత్రాస్థలాలను సందర్శించి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా టూరిస్టులకు వినోద యాత్రా పదుపాయాలన్నిటిని శ్రీకాకుళం జిల్లా జనసంబంధ శాఖవారు ఏర్పాటు చేశారు.

నెల్లూరు : గూడూరు పంచాయితీ సమితి బిరదవాడలో ఇటీవల హరిజన దినోత్సవం జరిగినది. శ్రీ తంబిరెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ జి వాగేశ్వరరావు శ్రీ బి. నరహరిరావు కుమారి విక్టోరియా ఉపన్యసించారు.

విజయవాడ ఇనుప వర్తకుల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, జనవరి 5— స్థానిక అయిరన్, హార్డువేర్ మర్చంట్సు అసోసియేషన్ లొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ఇటీవల శ్రీ పురిమి కామేశ్వరరావు అధ్యక్షతన అసోసియేషన్ ఆఫీసులో సర్వసభ్య సమావేశంలో జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు :

అధ్యక్షులు : శ్రీ గుండు అప్పారావు. ఉపాధ్యక్షులు : శ్రీ కొర్రప్రోలు లలితహనుమంతరావు. శ్రీ కొర్రాల విశ్వేశ్వరరావు. కార్యదర్శి : శ్రీ అత్తలూరి సత్యనారాయణ. సహాయ కార్యదర్శులు : శ్రీ పారేపల్లి రామకోటేశ్వరరావు, శ్రీ గెరి నరశింగరావు. కోశాధికారి : శ్రీ అన్నా కృష్ణమూర్తి.

సభ్యులు: సర్వశ్రీ కనిగిచర్ల అనంతకోటయ్య కనిగిచర్ల శేషయ్య. కొలిశెట్టి హనుమయ్య, జల్లా సుబ్బారావు. కొనకళ్ళ వెంకటశేషావతారం. తడికమళ్ళ శీతారామయ్య. పురిమికామేశ్వరరావు. చలువాది వెంకటేశ్వరరావు, కె. శివరామకోటి, మానేపల్లి వెంకట రాదాకృష్ణమూర్తి

వణుదుర్రు పంచాయతీ

సర్పంచ్‌గా శ్రీమతి వాడవల్లి అన్నపూర్ణమ్మ ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, జనవరి 5— కృష్ణాజిల్లా, కైకలూరు తాలూకా మండవల్లి పంచాయతీ సమితికి చెందిన వణుదుర్రులో 1964 జూన్‌లో శ్రీ చిత్తిజల్లు సాంబశివరావును సర్పంచ్‌గా ఎన్నుకొన్నారు.

1966 వ సంవత్సరాంతంలో శ్రీ సాంబశివరావు రాజీనామా ఇవ్వగా శ్రీ వాడవల్లి లక్ష్మణరావును సర్పంచ్ పదవికి ఎన్నుకున్నారు.

గత అక్టోబరులో సర్పంచ్ పదవికి ఆయనకూడా రాజీనామా ఇచ్చారు.

గత నెల 30 వ తేదీన శ్రీ వాడవల్లి వెంకట సుబ్రహ్మణ్యం భార్య శ్రీమతి వాడవల్లి అన్నపూర్ణమ్మను వణుదుర్రు పంచాయతీకి సర్పంచ్‌గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

గవరవరం సహకార సంఘం

కొత్త పాలక వర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, జనవరి 5—ఇక్కడకు సమీపానగల గవరవరం కోఆపరేటివ్ సొసైటీ ఎన్నిక స్థానిక పెద్దలు శ్రీ రాదా రాఘవరాజు వెంకటపతిరాజు, శ్రీ కంటమెట్టు చినరామారావు కృషివలన ఏకగ్రీవంగా జరిగినది.

అధ్యక్షులుగా శ్రీ కె. పెదరామారావు. ఉపాధ్యక్షులుగా శ్రీ గోపిన వెంకన్న ఎన్నికయారు.

డైరెక్టర్లు: సర్వశ్రీ చింతాపరామశర్మ, నల్లూరి వీరరాఘవులు. తాండ్రు నారాయణ, బి ఆర్.ఎ. సత్యనారాయణ, సీమకుర్తి శేషగిరిరావు.

ఎలక్షన్ ఆఫీసరుగా శ్రీ పి. లక్షణరావు పని చేశారు.

జగన్నాథపురం

కొయ్యలగూడెం, జనవరి 5— ఇక్కడకు సమీపానవున్న జగన్నాథపురం కోఆపరేటివ్ సొసైటీకి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినది. అధ్యక్షులుగా శ్రీ కునులూరి వెంకటరత్నం, ఉపాధ్యక్షులుగా శ్రీ మా రెడ్డి నరసింహారెడ్డి, డైరెక్టర్లుగా శ్రీయుతులు చావర్ల వెంకట్రావు, మాదేపల్లి అప్పారావు, యర్రమల్లి సూర్యచంద్రరావు, పేక్ అమీనాసాహెబ్, చెన్నంచెట్టి వెంకట్రావు, తాళ్ళ అప్పారావు ఎన్నికయారు.

సత్తెనపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

సత్తెనపల్లి, జనవరి 5—గుంటూరు జిల్లా సత్తెనపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవం ఇటీవల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగినది.

శ్రీ యుతులు, వెలుగూరి వెంకటేశ్వర్లు, కొప్పురావూరి రామలు, మద్ది ఆదినారాయణ మొదలయినవారు సంఘం ఏటిస్థితి గురించి మాట్లాడారు.

నూతన సంవత్సరానికి ఈ కింది పాలక వర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ అన్నం నరసింహారావు. ఉపాధ్యక్షులు: శ్రీ ఎలూరి పార్థసారథి, ప్రధానకార్యదర్శి: శ్రీ కొత్తమాసు జగన్నాథరావు, సహాయ కార్యదర్శి శ్రీ కవిరిశెట్టి చినదానయ్య, కోశాధికారి: శ్రీ చలంచర్ల రామసుబ్రహ్మణ్యం.

మరి అనుగుడు సభ్యులను ఎన్నుకోవడానికి కమిటీకి అధికారం ఇస్తూ తీర్మానించారు.

శంకుస్థాపన

సత్తెనపల్లి, జనవరి 5—స్థానిక గాంధీ చౌకులో ప్రతిష్ఠించివున్న గాంధి, నెహ్రూ, ప్రకాశం, పొట్టిశ్రీరాములు విగ్రహాలమీద అచ్ఛాదనలేక ఎండలకు, వానలకు గురయి ప్రిగహాల రూపురేఖలే మారుతున్న పరిస్థితులను గమనించి ఇక్కడి శ్రీ లక్ష్మీటాకీస్ భాగస్థులు, ప్రముఖ భూస్వామి శ్రీ సాదినేని కృష్ణారావు తమ తండ్రి కీర్తి శేషులు శ్రీ సాదినేని కోటయ్య జ్ఞాపకచిహ్నంగా సిమెంటు స్తూపంతో శాశ్వతమైన కట్టడాన్ని నిర్మించి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

గడియారం స్తంభానికి మంత్రిచే ప్రారంభోత్సవం

సత్తెనపల్లి, జనవరి 5—శ్రీవెలిగిర్ల సత్యనారాయణరావు ఇటీవల ఇక్కడి ప్రధాన కూడలిలో 20 వేల రూపాయలకు పైగా వెచ్చించి సుమారు 40 అడుగుల ఎత్తున ఆకర్షణీయంగా నిర్మించిన "వాసవి టవర్ క్లాక్"కు ప్రారంభోత్సవం చేశారు.

సభకు పిరంగిపురం పంచాయితీ సమితి ప్రెసిడెంటు శ్రీ పొద్దుంకోటిరెడ్డి అధ్యక్షత వహిస్తూ సత్తెనపల్లి వైశ్యయువజన సంఘం పట్టుదలకు, ఏకీభావానికి ఈ కట్టడం నిదర్శనమని పేర్కొన్నారు.

శ్రీయుతులు కపిలవాయి

క్రీడాభిరామం

ఆస్ట్రేలియా—వెస్ట్‌ఇండీస్ టెస్ట్ క్రికెట్

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 547 పరుగులకు ఆలౌట్

న్యూఢిల్లీ. జనవరి 5—

ఆస్ట్రేలియా, వెస్ట్ ఇండీస్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ టెస్టు పోటీలో మూడవ రోజున ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్‌లో 547 పరుగులకు ఆలౌట్ అయింది వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 264 పరుగులు చేసింది

లంచ్ విరామ సమయానికే ఆస్ట్రేలియా జట్టు వెస్ట్ ఇండీస్ జట్టుపై 147 పరుగుల అధిక్యత సంపాదించింది. అప్పటికి ఇంకా మూడు వికెట్లు ఉన్నాయి.

తేనీటి విరామ సమయానికి తొమ్మిది వికెట్ నష్టానికి 524 పరుగులు చేసింది.

వాల్టర్స్ 118 పరుగులు చేసి గిబ్స్‌బౌల్ చేయగా బౌలయ్యాడు.

లంచ్ విరామ సమయానికి వెస్ట్ ఇండీస్ జట్టులోని హోల్ 19 ఓటర్లకు ఒక మెయిడెన్ చేయగా 95 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసుకొన్నారు.

మత విషయాల సలహా సంఘం

హిందూధర్మ ప్రతిష్ఠాపన కమిటీ కూడా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. జనవరి 5— 1966 హిందూమత సంస్థల, ధర్మసంస్థల చట్టంలోని విభంధనల కింద త్వరలో ఒక మత విషయాల సలహా సంఘాన్ని, హిందూ ధర్మ ప్రతిష్ఠాపన సంఘాన్ని ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలియవచ్చింది.

ఆగమ శాస్త్రాలలో ప్రజ్ఞాశాలులైనవారిని హిందూమత బోధనలలోను, సంస్కృతిలోను ప్రావీణ్యం గణించిన వందితులను మత విషయాల సలహా సంఘంలో నియమించడం జరుగుతుంది శాస్త్రాలకు సంబంధించిన విషయాలు, హిందూ దేవాలయాలకు అవి వర్తించే తీరు మున్నగు విషయాలపై దేవాదాయ, ధర్మాదాయ శాఖకు ఈ సంఘం సలహా లిస్తుంది.

వేదాలలో ఎండితులైనవారిని హిందూ ధర్మ ప్రతిష్ఠాపన సంఘంలో నియమిస్తారు. ప్రజలలో హిందూ ధర్మం ప్రచారానికి ఈ కమిటీ కృషి చేయగలదు.

హిందూ ధర్మ ప్రతిష్ఠాపన సంఘానికి అవసరమైన నిధులను తిరుమల-తిరుపతి దేవస్థానం సమకూర్చగలదు.

దేవాదాయశాఖ ప్రణాళిక పరిధిలోకి రాని దృష్ట్యా రాష్ట్రంలో చరిత్రాత్మకమైన, ప్రాచీనమైన దేవాలయాల పునరుద్ధరణ ప్రణాళికాబద్ధంగా జరిగే అవకాశం లేదని దేవదాయ శాఖ ప్రతినిధుల వాదు చెప్పారు.

కేరళలో ముస్లిమ్‌ల జిల్లా ఏర్పాటు

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సమర్థన

హైదరాబాద్. జనవరి 5—"పూర్తిగా ముస్లిం మెజారిటీగల ఒక రాష్ట్రాన్ని ఇండియాలో భాగంగా వుండడానికి అత్యంతరం లేనిపక్షంలో, ముస్లిం మెజారిటీలో కేవలం ఒక జిల్లాను రాష్ట్రంలో భాగంగా ఏర్పాటు చేయడానికి మాత్రం అభ్యంతరం ఎందు ఉండాలి?"

కేరళలో ముస్లిం మెజారిటీతో మాలాప్పురం జిల్లా కొత్తగా ఏర్పాటు విషయమై ఒక పత్రికా విలేకరి ప్రశ్నించగా, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సమాధానంగా పై ప్రశ్నను వేశారు.

సమాచారశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొనబోతూ నిన్న ఇక్కడికి వచ్చిన పెంపే పత్రికలవారితో మాట్లాడుతూ, తమ రాష్ట్రంలోని ఒక జిల్లా పునర్వ్యవస్థీకరణ విషయమై మిగతా రాష్ట్రాలకు ఎందుకంత ఆసక్తి చూపుతున్నవో తమకు అవగతం కావడంలేదని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

గాంధీ శతజయంతి సందర్భంగా పాదయాత్ర

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. జనవరి 5— గాంధి శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పాదయాత్రలు నిర్వహిస్తారు. ఇవి రాష్ట్ర సర్వోదయ మండల్, గాంధీ స్మారకనిధి, భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన జరుగుతాయి.

ఈ పాదయాత్రలకు శాసనసభ్యులు శ్రీ పి హెచ్. బి. మూర్తిరాజు నాయకత్వం వహిస్తారు.

జనవరి 30 నుంచి ఫిబ్రవరి 20 వరకు రాయలసీమ జిల్లాలోను, మార్చి ఏప్రిల్ నుంచి 25 వరకు, ఏప్రిల్ 18 నుంచి మే ఎనిమిది వరకు తెలంగాణా జిల్లాలలో ఆగస్టు మూడు నుంచి 21 వరకు నెల్లూరు గుంటూరు జిల్లాలలో సెప్టెంబర్ 11 నుంచి ఉత్తర సర్కార్ జిల్లాలలోను పాదయాత్ర జరుగుతుంది

పాదయాత్ర అక్టోబర్ రెండవ తేదీ విజయవాడ గాంధిస్థూపం వద్ద అంతమవుతుంది.

గుంటుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఆయకట్టుకు నీరు

కలెక్టరు అంగీకారం

మైలవరం, జనవరి 5— ఈసంవత్సరం రాబీ కాలంలో అధిక దిగుబడిని ఇచ్చే వరి వంగడాలను వేయడానికి కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ శ్రీనివాసశాస్త్రి గుంటుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముక్రింద సుమారు 1200 ఎకరాలకు నీరు ఇవ్వడానికి ప్రప్రథమంగా అంగీకరించారు.

మైలవరం బి. డి. ఓ. శ్రీ ఎ సత్యనారాయణ ఆధ్వర్యాన అధిక దిగుబడిని ఇచ్చే వరి వంగడాల సాగుపద్ధతులను తెలియపరచే విమిత్తం మొన్న రైతుల సదస్సును ఏర్పాటు చేశారు. సదస్సుకు శ్రీ పెద్దర్ల వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

మైలవరం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్ వి ఆర్. జి. నరసింహారావు ఉపన్యసించారు. విజయవాడకు చెందినజిల్లా అధికారి శ్రీ ఎం. అప్పలనాయుడు సమితి వ్యవసాయ విస్తరణాధికారులు, శ్రీ నాగమునేశ్వరరావు, శ్రీ పి. కృష్ణమూర్తి రైతులకు తమ సహకారాన్ని వాగ్దానంచేశారు.

సుల్తానాబాద్ సమితి సర్వసభ్య సమావేశం

విత్తనాల పంపిణీపై సమీక్ష

సుల్తానాబాద్. జనవరి 4— సుల్తానాబాద్ సమితి ఇటీవల సమావేశమై 332 క్వింటాళ్ల ధాన్యపు విత్తనాలు, 1400 కిలోల బంగాళాదుంపల విత్తనాల ప్రొక్యూర్‌మెంట్, పంపిణీ విధానాలపై సమీక్ష చేసింది.

సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

చిన్నతరహా నీటిపారుదల పథకాలకు 65 వేల 5 వందలు కేటాయించింది.

భూమితనఖా బ్యాంకులకు అప్పులకొరకై సమర్పించబడిన దరఖాస్తులను వాటి మంజూరు పైన ఈ సమావేశంలో చర్చించారు.

కరీంనగరం జిల్లానుంచి ఈ ప్రభుత్వానికి రావలసిన బకాయిలను దుర్భిక్ష ఎరిస్థితుల దృష్ట్యా విరిపివేయవలసిందని ప్రభుత్వాన్ని కోరడానికి ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం జరిగినది.

జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్

ఉత్తర ప్రదేశ్ సెమీ ఫైనల్స్ చేరిక

తిరువేంద్రం, జనవరి 5— ఇక్కడ జరుగుతున్న 17 వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఉత్తరప్రదేశ్ జట్టు కేరళ జట్టును తిరిగి ఆడిన క్వార్టర్ ఫైనల్స్‌లో నేటి ఉదయం ఓడించి పురుషుల సెమీ ఫైనల్స్‌లోకి వచ్చింది.

నేటి సాయంత్రం ఉత్తరప్రదేశ్ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టుతో సెమీ ఫైనల్స్ ఆడుతుంది.

తోట్లవల్లూరులో కృష్ణాజిల్లా చెరుగుడు పోటీలు

విజయవాడ జనవరి 5— శ్రీ గన్నే గంగాధరరావు మెమోరియల్ కృష్ణాజిల్లా చెరుగుడు టోర్నమెంట్సు ఈనెల 12, 13, 14 తేదీలలో తోట్లవల్లూరులో జరుగుతాయి.

ఈ నెల ఏకాదశి తేదీలోపుగా పోటీలలో పాల్గొనే టీముల దరఖాస్తులు చేరాలని తెలియజేశారు.

నీపా మిల్స్‌లో న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి

భాంద్రా. జనవరి 5- పశ్చిమ్ కరంగంలోని నీపామిల్స్ 1968 మార్చి 31 వ తేదీతో అంతమైన ఆర్థిక సంవత్సరంలో బ్లీచింగ్ చేయబడిన న్యూస్‌ప్రింటు 30.147 టన్నులు బ్లీచింగ్ చేయని న్యూస్ ప్రింటు 1.161 టన్నులు ఉత్పత్తిచేసినట్టు మిల్లు యాజమాన్యం విడుదలచేసిన ఒక అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

తెల్ల న్యూస్‌ప్రింట్‌మీద 316.95 లక్షలు బ్లీచ్‌చేయని 12.19 లక్షలు అదాయంవచ్చిందట.

నాలుగు శాతం డివిడెండ్ ప్రకటించారు.

తుపాను సహాయకృషి

శ్రీకాకుళం జిల్లాలో రెండుకోట్ల వ్యయం

మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, జనవరి 5—

శ్రీకాకుళం జిల్లా తుపాను సహాయక కార్యక్రమాల క్రింద రెండు కోట్ల రూపాయలకు పైగా ఖర్చుపెట్టడం జరుగుతుందని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి బి రాజు నిన్న ఇక్కడ విలేకరులతో అన్నారు

తుపాను బాధిత ప్రాంతాలైన ఇచ్ఛాపురం, సోంపేట, పెక్కలి తాలూకాలలోను, ఏజన్సీ ప్రాంతాలైన పార్వతీపురం, పాతపట్నం తాలూకాలలోను మూడురోజుల పాటు పర్యటించిన తరువాత రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీసిద్ధారెడ్డితో శ్రీ వి. బి. రాజు విన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

తుపాను సహాయక కార్యక్రమాలలో రెండుకోట్ల 30 లక్షల రూపాయల మేరకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ వి.బి. రాజు చెప్పారు.

కడచిన అక్టోబరులో సంభవించిన తుపానువలన మూడు లక్షలకు పైగా కొబ్బరిచెట్లు, వందలాది ఇళ్ళు నాశనమైనాయని అయన పేర్కొన్నారు.

కొబ్బరిమొక్కల నాట్లకు ఇస్తున్న అప్పులు చాలడం లేదని తుపాను బాధితులైన రైతులు విజ్ఞప్తిచేశారు.

కొబ్బరి మొక్కలను నాటగోరే సన్నకారు రైతులకు ఎకరానికి గరిష్ఠ పరిమితిగా అయిదు వందల రూపాయలు ఇవ్వడంలో ప్రాముఖ్యత నియాలని జిల్లా కలెక్టరును తదితరులను మంత్రి ఆదేశించారు.

స్థానికంగా లక్ష 50 వేల కొబ్బరిమొక్కలను సేకరించడం జరిగింది, నాటు జూన్‌లో ప్రారంభమౌతాయి.

తుపాను బాధిత ప్రాంతాలలో జిల్లా పాలకవర్గం చేసిన గణనీయమైన కృషిపట్ల శ్రీ వి.బి. రాజు తృప్తి ప్రకటించారు.

శ్రీకాకుళం జిల్లా పరిషత్ హాలులో నిన్న ఉదయం జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల నుద్దేశించి మాట్లాడుతూ, దీర్ఘకాలిక దుర్భిక్ష సహాయక కార్యక్రమాలను, తక్షణ కార్యక్రమాలను అయన వివరించారు.

దుర్భిక్ష సహాయక కార్యక్రమాల కింద కోటి 35 లక్షలు మంజూరు అయినట్టు, తుపాను సహాయక పథకాలకు రెండు కోట్లకుపైగా సహాయం జరుగుతుందని శ్రీ వి. బి. రాజు తెలియజేశారు.

బాధితులై వున్న ప్రజలకు అంత పెద్ద మొత్తం ఖర్చుపెట్టడం ప్రభుత్వానికి ఇదే మొదటిసారి అని శ్రీ వి.బి. రాజు అన్నారు.

ప్రభుత్వ సహాయం పట్ల ప్రజలు తృప్తి పడడంపై అయిన హర్షం ప్రకటించారు.

పలువురు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు శ్రీయులు వి. బి. రాజు, సిద్ధారెడ్డి గార్లకు వివిధ సమస్యలను వివేదించారు.

వాటినన్నిటిని తెలుసుకొని సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ ఎస్. కె. గురుస్వామి, శ్రీ హరీం, శ్రీ పి.యస్. కృష్ణన్, ఎస్.బి. యాదగిరిలతో చర్చించారు.

శ్రీ వి. బి. రాజు, శ్రీ సిదారెడ్డి విమానంలో హైదరాబాద్ వెళ్లిపోయారు.

శ్రీ అన్నాదురై

మద్రాసు. జనవరి 5— మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నాగర్‌కోయిల్ వెళ్ళి పోలింగ్ జరిగి, కౌంటింగ్ పూర్తిఅయేవరకు అక్కడే వుండగలరని తెలుస్తున్నది.

లోకసభకు జరిగే ఈ ఉపఎన్నిక పంచాయతీ సమితుల అధ్యక్షులు శ్రీ మిర్తి

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తీవ్రకృషి

రంపచోడవరంలో గొట్టపుబావికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ పార్థసారథి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి. జనవరి 5—

గిరిజనులకు స్థిరనివాస సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం కాలనైజేషన్ పథకాలను రూపొందిస్తున్నదని రాజమండ్రి సబ్-కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి తెలియజేశారు.

శ్రీ ఆర్. పార్థసారథి మొన్న ఇక్కడికి 35 మైళ్ళ దూరంలో వున్న రంపచోడవరంలో రు. 2 840-ల ఖర్చుతో ఎంపాయరీ సమితి నిర్మించిన మంచినీటి గొట్టపుబావికి ప్రారంభోత్సవంచేస్తూ ఏజన్సీ ప్రాంతంలో ముఖ్యంగా అవసరమైనది భూగర్భ జలాలను వెలికి తీయడమేనని ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి వారిని ఒకచోట స్థిరపరచడానికి కాలనైజేషను పథకాలను తయారు చేస్తున్నదని త్వరలోనే వీటిని అమలుపరచినపుడు వారికి వ్యవసాయానికి భూములు, ఎడ్లు మంచి విత్తనాలు, సాగుకు నీరుసరఫరా కాగలవని శ్రీ పార్థసారథి చెప్పారు. ఈ ఏజన్సీలో వారి అభివృద్ధికి తలపెట్టిన 23 పథకాలలో అవి పథకాలు పూర్తియైనవని అయన అన్నారు.

గిరిజనుల వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ఈ సంవత్సరం రు 40,000 లతో దీనిన సంకరజాతివిత్తనాలను పంచిపెట్టిందని, రంపచోడవరం సమితిలో బరాణీ ఎంటకు సంకరజాతి విత్తనాలను 100 కేజీలు పంచారని సమితి అధ్యర్యంలో పాక్కుపేట పంచాయతీలో వున్న ఊట్ల గ్రామంలో వేశారని, గిరిజనులు అదు ఎకరాలలో వేసి విజయం గాంచారని. సంకరజాతి జొన్న విత్తనాలవలన పూర్వం ఎకరానికి ఎనిమిది బస్తాలు ఎండేచోట ఇప్పుడు ఎకరానికి 14 నుంచి 16 బస్తాలు పండుతున్నదని, గత సంవత్సరం 260 ఎకరాలలో సంకరజాతి జొన్నవెయ్యగా, ఈ సంవత్సరం 2.000 ఎకరాలలో వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ పార్థసారథి చెప్పారు.

గిరిజనుల విద్యావిషయంలో మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు లేకపోతే ఎక్కువమంది పిల్లలు పాఠశాలలకు రానందున ఇప్పుడున్న రెండు గిరిజన హాస్టళ్ళు చాలవని. మరి అయిదు లేక అరు గిరిజన ప్రాంతాలలో హాస్టళ్ళు పెట్టాలని, మారేడుమిల్లిలో ఒక ఉన్నత పాఠశాలను స్థాపించాలని తాము తలబోస్తున్నట్టు సబ్ కలెక్టరు చెప్పారు.

గ్రామీణ విద్యుత్ ఎదకం క్రింద చినరమణయ్యపేట, పూడిపల్లి గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఈ సంవత్సరం మారిలోగా జరుగుతుందని, వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి గిరిజన ప్రాంతాలలో బాగా జరిగేట్లు శ్రద్ధ వహించబడుతున్నదని. ఇంగ్లీషు కూరగాయలను, బంగాళా దుంపలను ఇక్కడ అధికంగా పండించే పావకాశాలున్నందున, కమలాఫలాలు విరివిగా పండుతోన్న దృష్ట్యా గిరిజనుల ఆర్థికాభివృద్ధికి కాఫీ తోటల అభివృద్ధితోపాటు, శాస్త్రీయంగా పండ్ల విత్తన కేంద్రాన్ని నిర్మించే తలంపు ప్రభుత్వానికున్నదని శ్రీ పార్థసారథి చెప్పారు,

రాజమండ్రి - భద్రాచలంలను రోడ్డు ద్వారా కలిపేందుకు అనువుగా మారేడుమిల్లికి అరుమైళ్ళ దూరంలో పాములేరుపై 4 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించదిం పూర్తియైనదని. అయితే అక్కడికి 30 మైళ్ళదూరంలోవున్న శబరిపై వంతెన నిర్మాణం జరిగితే కాని రాజమండ్రి భద్రాచలంలు పరస్పరరోడ్డు సంబంధం కల్గివుండవని, మారేడుమిల్లి పంచాయతీ సమితిలోని గ్రామాలను ఒకదానితో ఒకటి కలిపేందుకు అన్నంపల్లి నుంచి కాకవాడ వరకు దుర్భిక్ష నివారణ పనుల విధి మంచి 40,000 ఖర్చుతో 20 మైళ్ళ రోడ్డు వేయడం జరిగిందని. సమితిలోని మారుమూలల కొండ జరియలలో వున్న గ్రామాలన్నిటికి మారేడుమిల్లితో సంబంధం అన్ని కాలాలలోను కలిగించుటకు పాములేరుపై కుంట వాడివద్దనాలుగు లక్షల రూపాయల ఖర్చుతో మరో వంతెనను నిర్మించడానికి జిల్లాపరిషత్తు సిద్ధంగా వున్నదని సబ్-కలెక్టరు శ్రీ పార్థసారథి చెప్పారు.

గిరిజన ప్రాంతంలోని గ్రామాలవారికి సౌలభ్యంకోసం అన్ని నిత్యజీవితావసరవస్తువులను ఒక సంచార శకటంద్వారా అందజేయడానికి ఏర్పాటు జరిగాయని సబ్-కలెక్టరు చెప్పారు.

గిరిజనులు కాఫీ తోటల పెంపకంలో చాలా ఉత్సాహం కనబరుస్తోన్నందుకు తమ హర్షం ప్రకటించి శ్రీ పార్థసారథి ఈ సంవత్సరం మారేడుమిల్లి కాఫీ తోటలలో రు. 85,000లు ఖరీదుచేసే 17 టన్నులకాఫీ గింజలు ఉత్పత్తిఅయ్యాయని, ఇది ఇంకా బాగా అభివృద్ధిఅయ్యే సావకాశాలున్నాయని. గిరిజనులకు ఈ కాఫీతోటల పెంపకంలో మంచి శిక్షణ ఇవ్వబడుతోందని కూడా చెప్పారు.

సబ్ కలెక్టరు వెంట వచ్చిన భూగర్భ జలాలపరిశోధకుడు శ్రీ టి. ఎస్. నరసింహన్ అక్కడ మారేడుమిల్లి ప్రాంతంలోని కొండ రాళ్ళలో ఖనిజాలకు, కొయ్యలకు మెరుగుపెట్టేందుకు ఉపయోగపడే 'గార్నెట్' అనే పదార్థము ఎక్కువగా కనబడుతుందని చెప్పారు, శ్రీ ఇ.వి.ఆర్. పార్థసారథి అనే మరొక అధికారి పరిశ్రమలకు ఉపయోగపడే 'గ్రాఫైట్' ఎక్కువగా దొరకగలదన్నారు.

రంపచోడవరం, మారేడుమిల్లి గిరిజన పంచాయతీ సమితుల అధ్యక్షులు శ్రీ మిర్తి వాడ పెద్దబ్బాయి. మెర్ల సన్యాసిరెడ్డి బాకు దెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వి. వరకురామ్. శ్రీ వి. గురుస్వామిగార్లు సబ్‌కలెక్టరు, ఇతర అధికారులకు స్వాగతం చెప్పారు.

రాజమండ్రి సబ్‌కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి అంతకు ముందు మారేడుమిల్లిలో, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, రామచంద్రపురం, పెద్దాపురం తాలూకాలకు చెందిన ఎన్. సి. సి. కేడెట్ల వదిరోజుల శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

ఇందులో 450మంది కేడెట్లు,అయిదుగురు అధికారులు పాల్గొంటున్నారు.

లెఫ్టినెంటు కర్నల్ ఎస్. దిపాండ అధ్యక్షతన నడుస్తున్న ఈ కేంద్రం 12 వ తేదీతో పూర్తి కాగలదు.

వంశధార ప్రాజెక్టు

చతుర్థ ప్రణాళికలో చేర్చాలని ముఖ్యమంత్రికి శ్రీ లచ్చన్న లేఖ

శ్రీకాకుళం, జనవరి 5 శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ గొలుగొండ లచ్చన్న ఇటీవల ముఖ్యమంత్రికి ఒక తంతిపంపుతూ వంశధార ప్రాజెక్టును నాల్గవ ప్రణాళికలో చేర్చాలని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించాలని కోరారు.

ముఖ్యమంత్రికి అయన ఒక లేఖ వ్రాస్తూ ఇటీవల కేంద్ర నీటిపారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వంశధార ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించి సవరించబడిన ప్రతిపాదనలపై హర్షం వెలిబుచ్చి నెలరోజులలోగా వివేదిక తయారుచేసి కేంద్రానికి పంపవలసిందిగా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించినట్టు పేర్కొన్నారు.

ప్రాజెక్టును రెండు దశలలో నిర్మించవచ్చునని డాక్టరు కె.ఎల్.రావు అభిప్రాయపడినట్టు శ్రీ లచ్చన్న ముఖ్యమంత్రికి తెలియజేశారు.

గొట్టివద్ద ఎడమ కాలువతో ఒకబ్రాంచ్ ఏరు కోట్లతో మొదటి దశలో నిర్మించాలని అయన అభిప్రాయపడినారు.

పాతపట్నం, శ్రీకాకుళం తాలూకా మెట్ట ప్రాంతాలను సేద్యం చేయగల కుడి కాలువతో నేరడి బరాజ్ నుంచి పంట కాలువను తీసుకొని 13 కోట్ల ఖర్చుతో హీర మండలంవద్ద రిజర్వాయర్ నిర్మించాలని అయన అభిప్రాయపడినట్టు కేంద్ర మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి తెలియజేశారు.

వంశధార ప్రాజెక్టుకోసం శ్రీకాకుళజిల్లా ప్రజలు ఆశతో వున్నారని. 1938 నుంచి మద్రాసు, ఆంధ్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రెసు ప్రభుత్వాలు వచ్చేయేడు నిర్మించగలమని ప్రతి సంవత్సరం ఆశ పెడుతున్నాయని, ఇంతవరకు ప్రాజెక్టు నిర్మాణం కొనసాగక పోవడంపై ప్రజలు విడుత్సాహపూరితులైనారని శ్రీ లచ్చన్న తన లేఖలో పేర్కొన్నారు.

ప్రాముఖ్యతనిస్తూ చతుర్థ ప్రణాళికలో వంశధార ప్రాజెక్టును చేర్చాలని, కరవు, తుపాన సహాయక పథకాల క్రింద కావలసిన నిధుల మంజూరును కేంద్రం నుంచి పొందడంలో ముఖ్యమంత్రి తమ వలుకు బడివి ఉపయోగించాలని శ్రీ లచ్చన్న శ్రీ బ్రహ్మానందరెడ్డికి మనవిచేశారు.

తెలంగాణలో ఉగ్రవాదులు చర్యలు

శ్రీ కె. శ్రీపతిరావు ప్రకటన

మందమర్రి, జనవరి 5— మందమర్రి, కళ్యాణఖని ఐ.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు శ్రీ కె. శ్రీపతిరావు తమ పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు;

"కడచిన డిసెంబరు 25 వ తేదీనాడు కొందరు పంపు విద్రోహులు ఉగ్రవాద కమ్యూనిస్టుల నాయకత్వంలో కార్మికుల కాలనీపై దాడిజరిపి కార్మిక సంఘం సభ్యులను, యువజన కాంగ్రెసు సభ్యులను హత్య చేస్తామని బెదరించారు.

"నక్సల్‌బారీ పద్ధతులలో ఎర్రజెండాలను ప్రధాన ప్రాంతాలలో ఎగురవేస్తూ, మావో సిద్ధాంతాలను వ్యాపింపజేస్తూ బలవంతంగా కమ్యూనిస్టులు పార్టీ విధులు వసూలు చేస్తున్నారు.

"పేరందరు శిక్షణ పొందిన రెండు వందల స్వచ్ఛంద సేవకులు ఉగ్రవాద కమ్యూనిస్టు ఉద్యమంలో శిక్షణ పొందిన వారు. "ఒకవిధమైన" తెలంగాణా ఉద్యమాన్ని ప్రారంభించ యత్నిస్తున్నారు.

"అమాయకులైన కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో వున్నాయి. ఉగ్రవాదులు మొత్తం ప్రాంతాన్ని కబళించి వేసేటట్టు ఉన్నారు. ఐ. ఎన్. టి. యు. సి. కాంగ్రెసు కార్యకర్తలు, యువజన కాంగ్రెసు కార్యకర్తలకు ప్రమాద సూచనలున్నాయి."

"ఈ విషయాలను ముఖ్యమంత్రికి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు తెలియజేయబడినాయి.

"కనుక, కమ్యూనిస్టులపై కఠిన చర్యలు గైకొని ఉగ్రవాదులను పట్టుపెట్ట వలసినదిగా కోరడమైనది",

మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసుల అత్యాచారాలు

కంట్రాక్టర్లతోకలిసి కల్లుపని వారలను హింసిస్తున్నట్టుఎం.పి. జి. వెంకటస్వామి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— మహబూబ్ నగర్ జిల్లాలో పోలీసులు కల్లు కంట్రాక్టర్లతో కలసి కల్లు పనివారలపై అత్యాచారాలు జరుపుతున్నట్టు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ జి. వెంకటస్వామి ఆరోపించారు.

ఐ.ఎన్.టి.యు.సి. ఆధ్వర్యాన ఒక యూనియన్‌గా ఏర్పడిన కల్లు పనివారలు ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనం 125 రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఆందోళన సాగిస్తున్నారని అయన పత్రికాప్రతినిధులకు చెప్పారు.

"దీనికి అంగీకరించని కంట్రాక్టర్లు కొత్తవారిని పనిలో చేర్చుకొని పోలీసుల సహాయంతో పాతవారిని ఇబ్బందులు పెడుతున్నారు. కల్వకుర్తి తాలూకా కూర్మెడ గ్రామంలో పోలీసులు 19 మంది కల్లుపని వారలను అరెస్టుచేసి వారిపట్ల దారుణంగా వ్యవహరించారు. వారిని ఒక నెలరోజుల పాటు కస్టడీలో వుంచారు.

"కల్వకుర్తిలో ప్రత్యేక పాయుధపోలీసు దళాన్ని నియమించారు వీరు కంట్రాక్టర్లకు అన్నివిధాలా తోడ్పడుతూ పనివారలపై అత్యాచారాలు జరుపుతున్నారు" అని అయన చెప్పారు.

ఈ విషయాలన్నీ తాను ముఖ్యమంత్రి, కార్మికమంత్రి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ దృష్టికి తెచ్చినట్టు అయన చెప్పారు. పోలీస్ అత్యాచారాలపై విస్తృతపాత న్యాయవిచారణ జరపాలని తాను కోరినట్టు అయన చెప్పారు.

కృష్ణాజిల్లాలో రిగ్గులకు నలభైవేలు మంజూరు

త్వరలో గొట్టపుబావుల త్రవ్వకం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు. జనవరి 5—

కృష్ణాజిల్లాలో గొట్టపుబావుల డ్రిల్లింగ్ వారం రోజులలో ప్రారంభం కాగలదని; రిగ్గుల విడిభాగాలు కావలసిన పరికరాలను కొనడానికి కలెక్టర్ 40 వేల రూపాయలు మంజూరు చేసినట్టు తెలుస్తున్నది

భారతీయ భూగర్భ పరిశోధన సంస్థ అధికారులు, విజయవాడ అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీర్, కృష్ణా జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ టి. సత్యనారాయణ, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఆర్. విశ్వనాథ అయ్యర్, జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణ మొన్న జిల్లా కలెక్టరును కలుసుకొని జిల్లాలో దుర్భిక్ష పీడిత ప్రాంతాలలో గొట్టపు బావుల త్రవ్వకం గురించి చర్చించారు. డ్రిల్లింగ్ పనుల ప్రారంభానికి నిధులు కావాలని కూడా కోరారు.

చవుక ధరల దుకాణాలకు బియ్యం సప్లయి నిలిపివేత

కృష్ణా జిల్లాలో వివిధ ప్రాంతాలలో పని చేస్తున్న 650 చవుకధరల దుకాణాలకు, భారతీయ ఆహారసంస్థ గిడ్డంగుల నుంచి బియ్యం విడుదల చేయవలదని కలెక్టరుకు రెవిన్యూబోర్డు, సివిల్ సప్లయిస్ శాఖ తాత్కాలికంగా తెలియజేసింది.

ఇందువలన ధరలు తెంపు లేకుండా పెరిగి పేదలు సామాన్యులు దెబ్బతింటారు.

చవుకధరల దుకాణాలను ప్రభుత్వం అక్టోబరు మొదటివారంలో తెరిపించనని, ఇవి మూడు మాసాలవరకే పనిచేశాయని. అందువలన బహిరంగ మార్కెట్లో సైతం బియ్యం ధరలకిలో రూపాయి 15 పైసలనుంచి రూపాయికి తగ్గిందని చవుకధరల దుకాణంలో కిలో 90 పైసలు బొప్పుసే దొరికే పని గమనార్హం

కొత్త పంట ధాన్యం మార్కెట్‌లోకి వస్తున్నందువలన ఈ పర్యవసానం కొనసాగిందని అధికారవర్గాల వలన తెలుస్తున్నది.

సంక్రాంతి పండుగకు కృష్ణాజిల్లాకు పండుబియ్యం లెవీ పంపడానికి సప్లయి చేయవలసిందిపి జిల్లా రెవిన్యూ అధికారి సివిల్ సప్లయిస్ డిప్యూటీ కమిషనర్‌ను కోరారని. రెవిన్యూ బోర్డు అనుకూలంగా పరిశీలించవచు నని తెలుస్తున్నది

జిల్లా ఉత్పత్తిదారుల నుంచి ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ చురుకుగా సాగుతున్నదని జిల్లా సప్లయి అధికారి శ్రీ టి ముపిరిత్నం తెలియజేశారు.

మచిలీపట్నం తుపాను వలన తమ పంటలు దెబ్బతిన్నాయన్ని మిషచేత కొందరు రైతులు ప్రొక్యూర్‌మెంటు ధాన్యం ఇవ్వడం లేదని అయన చెప్పారు,

ఉత్పత్తిదారులకు లెవీ ధాన్యం ఇవ్వడం ఆవశ్యకతను నచ్చజెప్పడం జరుగుతున్నదని తహసీల్దారులకు జిల్లా కలెక్టరు ఆదేశాలు పంపారు. చెప్పించడం వలన లెవీ ధాన్యం చెల్లించకపోతే వారిపై జనవరి